teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 389 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 1 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**జూన్ 1న సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్ల ఏర్పాటు**

**ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని సీఎస్ శాంతి కుమారి వెల్లడి**

**జూన్2న రాత్రి 11 వరకు ఉత్సవాలు కొనసాగింపు**

హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని సీఎస్ శాంతి కుమారి అన్నారు. ఇవాళ సీఎస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జూన్ 1వ తేదీ సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జూన్2న రాత్రి 11 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. 2వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు ట్యాంక్ బండ్ పై వెలుగులు విరజిమ్మే క్రాకర్స్, పటాకులు కాల్చుతారని, కార్నివాల్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం

**వేలాది మంది అమరులు అయ్యింది కాంగ్రెస్ వల్లనే అంటూ విమర్శలు**

**ట్విట్టర్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించిన కేటీఆర్**

.. వివరాలు 2లో



## హైదరాబాద్ పాస్‌పోర్టు కేంద్రాల్లో దరఖాస్తుదారులకు ఇక్కట్లు

**పాస్‌పోర్ట్ "మీ" సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ నిలిపివేత**

**ఇతర జిల్లాలకు పరుగులు తీస్తున్న నగరవాసులు**

.. వివరాలు 2లో



# ఎండ ప్రచండం

## రికార్డు స్థాయిలో "పగటిపూట" ఉష్ణోగ్రతలు



**చెమటలు కారే ఉక్కపోతతో రాష్ట్ర ప్రజల ఉక్కిరిబిక్కిరి**

**ఎండల తీవ్రత కారణంగా నిర్మానుష్యంగా ప్రధాన రోడ్లు**

**పలు జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు**

తెలంగాణలో ఈ ఏడాది వేసవి కాలం మొదలైన నాటి నుండి భానుడు తీవ్ర ఎండలతో విజ్రుంభిస్తూనే ఉన్నాడు. మధ్య మధ్యలో చల్లటి మేఘాలతో వాతావరణ మార్పుల కారణంగా మరియు వర్షాల కారణంగా కొత్త వరకు ప్రజలకు ఉపశమనం లభించింది. మొన్నటి వరకు వర్షాల వల్ల వాతావరణం చల్లగా ఉండి వారి పనుల్లో హడావిడిగా ఉన్నారు. మళ్ళీ ఎండలు తారా స్థాయికి చేరుతుండడంతో జనాలు బయటికి రావడం లేదు. తీవ్ర ఎండల వల్ల చెమటలతో, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు రాష్ట్ర ప్రజలు.

తెలంగాణ బ్యూరో, మే 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఒకవైపు మాడు పగిలే ఎండ, వడగాల్పులు మరోవైపు చెమటలు కారేలా ఉక్కపోతతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రాష్ట్రంలో ఎండలు

మిగతా 2 లో

## హైదరాబాద్‌లోని రెస్టారెంట్లకు "హైజీన్" రేటింగ్స్



**నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయం**

**15 మంది సభ్యులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు**

**పరిశుభ్రత ప్రమాణాల పెంపుకు జీహెచ్ఎంసీ సహకారం కోరిన ఎన్ఆర్ఏఐ**

**కచ్చిత అమలుకు జారీకానున్న ఆదేశాలు**

హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని రెస్టారెంట్లకు హైజీన్ రేటింగ్స్ ఇవ్వాలని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) నిర్ణయించింది. నగరంలోని పలు రెస్టారెంట్లపై ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. అక్కడి ఆహారంలోని నాణ్యతను, వంట శాలల్లోని శుభ్రతపై క్షుణ్ణంగా

మిగతా 2 లో

## మేడిగడ్డ కాళేశ్వరంపై ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

**జూన్ 6న హైదరాబాద్ రానున్న కాళేశ్వరం కమిషన్ చైర్మన్**

**అందిన రిపోర్టులు, వచ్చిన ఫిర్యాదులను పరిశీలించనున్న చైర్మన్**



హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. జూన్ 6న కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ హైదరాబాద్ కు రానున్నారు. ఇప్పటి వరకు అందిన

మిగతా 2 లో

# తప్పుడు వార్తలపై సర్కార్ సీరియస్

**ఫేక్స్ ప్రచారం చేసే సోషల్ మీడియా సంస్థలను కట్టడికి యోచన**

**లీగల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయంతో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం**

తెలంగాణ బ్యూరో, మే 31 (తీన్మార్ న్యూస్): సర్కారుపై తప్పుడు ప్రచారం చేసే సోషల్ మీడియా సంస్థలను కట్టడి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇందుకోసం త్వరలో లీగల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయాలు తీసుకున్న తరువాత తుది నిర్ణయం తీసుకునే చాన్స్ ఉందని సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విపక్ష లీడర్లు, వారికి సపోర్టుగా పనిచేస్తున్న వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న

మిగతా 2 లో








## దేశ రాజధాని "ఢిల్లీ" లో నీటి కరువు పరిస్థితులు

2

**నీటిని వృధా చేస్తే రూ.2వేల వరకు జరిమానా**

**నిబంధనల అమలుకు ఢిల్లీ సర్కార్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు**



## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌ల అదనపు ఆదాయానికి కసరత్తు

**కసరత్తు చేస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ**

**నెల రోజుల పాటు ప్రజల అభ్యంతరాల స్వీకరణ**

**జులై చివర్లో లేదా ఆగస్టు నుంచి అమలు**

రాష్ట్రంలో భూముల మార్కెట్ వాల్యూ పెంపుతో ఏటా రూ.4 వేల కోట్లు అదనంగా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. బహిరంగ మార్కెట్‌లో అమ్మకాలు, కొనుగోళ్ల ధరల ప్రకారం భూముల మార్కెట్ వాల్యూ శాస్త్రీయంగా ఉండేలా అధికారులు పెంపు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు.

తెలంగాణ బ్యూరో, మే 31 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భూముల విలువ పెంపుపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, ఏఐజీలు, జాయింట్ ఐజీలు, డీఐజీలు వివరాలు తీస్తున్నారు. ఎక్కడ ఎంత పెంపు అవసరం ఉంది, ఏ మేరకు పెంచాలనే

మిగతా 2 లో

## కొనసాగుతున్న ఏసీబీ దాడులు పట్టుబడుతున్న అధికారులు

**కేసు ముసివేయడానికి ఎస్హెచ్ఓ 3లక్షలు డిమాండ్**

తెలంగాణ బ్యూరో, మే 31 (తీన్మార్ న్యూస్): వనపర్తిలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ మరియు స్తంభాల ఏర్పాటుతో పాటుగా రెండులక్షల పదకొండువేల నాలుగువందల ఇరవైఒక్క రూపాయల బిల్

మిగతా 2 లో




## ఇంటర్ జూన్ 4 నుంచి 12 వరకు ప్రాక్టికల్ పరీక్షలు

**మూల్యాంకనం ప్రక్రియ జూన్ 1 నుంచి 5కి వాయిదా**

**జూన్ 3 నుంచి ప్రారంభంకానున్న పది సప్లిమెంటరీ పరీక్షలు**

హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలు జూన్ 3వ తేదీ వరకు

మిగతా 2 లో





## మేడిగడ్డ కాళేశ్వరంపై ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

**మొదటి పేజీ తరువాయి**

రిపోర్టులు, వచ్చిన ఫిర్యాదులను మొదటగా పరిశీలించనున్నారు. ఆతర్వాత రెండో వారంలో పలువురికీ సమన్లు జారీ చేసే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టకు పనిచేసిన ఈఎన్సీలు, ఇంజనీర్లు, మాజీ అధికారులను పిలిచి..వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఫిర్యాదులు చేసిన వారిని సైతం పిలిచి విచారణ చేయనున్నారు కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్. నేటితొ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు గడువు ముగిసింది. మరోవైపు ఇప్పటికే కాళేశ్వరం లోని బ్యారేజీలను కమిషన్ సభ్యులు రెండు సార్లు విజిట్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం




హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణలో వేలాది మంది అమరులు అయ్యింది కాంగ్రెస్ పార్టీ వల్లనే అంటూ విమర్శించారు. అమరవీరుల స్థూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరి వల్ల అంటూ ప్రశ్నించారు. కాగా కేటీఆర్ ట్విట్టర్ వేదికగా తెలంగాణాలో వేలాది మంది అమరులు అయ్యింది ఎవరి వల్ల అమరవీరుల స్థూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరివల్ల, 1952లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది ఎవరు. కాంగ్రెస్ ప్రభుత్వం 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది ఎవరు, కాంగ్రెస్ ప్రభుత్వం. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11/14 సీట్లలో తెలంగాణ ప్రజాసమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది ఎవరు కాంగ్రెస్ ప్రభుత్వం, దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది ఎవరు కాంగ్రెస్ ప్రభుత్వం, 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణం ఎవరు, కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు అంటూ కెటిఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## హైదరాబాద్ పాస్‌పోర్టు కేంద్రాల్లో దరఖాస్తుదారులకు ఇక్కట్లు

హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని పాస్‌పోర్టు కేంద్రాల్లో సేవలు నిలిచిపోయాయి. ఒక రోజు రెండు కాదు ఒకే సారి ఐదురోజులుగా ఇదే జరుగుతుంది. బేగంపేట, అమీర్‌పేట, టోలిచౌకిల్లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ ను అధికారులు నిలిపివేశారు. వాస్తవానికి ఆన్‌లైన్‌లో ఈ కేంద్రాలకు స్లాట్‌లు ఉన్నట్లు కనిపించడంతో పెద్ద ఎత్తున నగరవాసులు. అయినా స్లాట్ లు బుకింగ్‌లు చేయడం లేదంటున్నారు. దీంతో నగరవాసులు పాస్ పోర్టుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి సేవలు నేపథ్యంలో పాస్‌పోర్టు దరఖాస్తులు పెరుగుతాయి. డిమాండ్ భారీగా ఉంటుంది. ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయ అధికారులు ఆయా మీసేవా కేంద్రాల్లో సేవలను నిలిపివేశారు. దీంతో నగరవాసులు ఇతర జిల్లాలకు పరుగులు తీస్తున్నారు. కాగా నగరవాసుల సంఖ్య పెరగడంతో పక్కనే ఉన్న మేడ్చల్, వికారాబాద్, నల్గొండ పాస్‌పోర్టు కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి. దీంతో పాస్‌పోర్టు కోసం ప్రయాణాల భారం మోపుతున్నారని నగర ప్రజలు వాపోతున్నారు. ఇక ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి ఫిర్యాదులు పంపుతున్నా స్పందించే వారు లేరని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు.

## కొనసాగుతున్న ఏసీబీ దాడులు పట్టుబడుతున్న అధికారులు



**మొదటి పేజీ తరువాయి**

సెటిల్ మెంట్ కొరకు ఓ వ్యక్తి దగ్గర పంతొమ్మిదివేల రూపాయలు లంచం తీసుకుంటున్న దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థకి చెందిన ముగ్గురు అధికారులు పి. నాగేంద్ర కుమార్ సూపరింటెండ్ ఇన్ ఇంజనీర్, ఎం. నరేంద్ర కుమార్ డివిజనల్ ఇంజనీర్ మరియు మధుకర్ అసిస్టెంట్ ఇంజనీర్ లను వలపన్ని అవినీతినిరోధక శాఖ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. మరో అధికారిని ఒక కేసును మూసివేయడం కోసం 3 లక్షల రూపాయల లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. వివరాలు పరిశీలిస్తే కుషాయిగూడ రక్షకభట ఎస్హెచ్ఓ జి. వీరస్వామి, మరియు షేక్ షఫీ - ఎస్ఐ. ఎల్.ఉపేందర్ అనే ప్రైవేట్ వ్యక్తి ద్వారా ఈ లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

## ఇంటర్ జూన్ 4 నుంచి 12 వరకు ప్రాక్టికల్ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి**

కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పరీక్షల నిర్వహణ పూర్తికాగా మరో రెండు రోజుల పాటు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 1న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్లు, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్లు పరీక్షలు ఉన్నాయి. ఇక జూన్ 3న మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్లు, జియోగ్రఫీ పేపర్లు పరీక్షలు జరుగుతాయి. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను రెండు పూటలా నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షల అనంతరం జూన్ 4 నుంచి 8వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్ష జూన్ 10వ తేదీన ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జూన్ 11న జరుగుతుంది. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జూన్ 12న జరుగుతుంది. ఇదిలా ఉంటే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను జూన్ 1 నుంచి 5వ తేదీకి వాయిదా వేస్తూ ఇంటర్ బోర్డు తాజాగా నిర్ణయం తీసుకుంది. మార్చిన తేదీల ప్రకారం తొలి విడత జూన్ 5 నుంచి, రెండో విడత జూన్ 7వ తేదీ నుంచి మూల్యాంకన ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఇంటర్‌బోర్డు స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం, పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కారణాల వల్ల మూల్యాంకన ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఇంటర్ బోర్డు పేర్కొంది. మరోవైపు ఈ ఏడాది ఇంటర్ వార్షిక పరీక్షలు, ప్రాక్టికల్స్, మూల్యాంకనం చేపట్టిన అధ్యాపకులకు ఇంత వరకు ప్రభుత్వం గౌరవ వేతనాలు చెల్లించలేదు. వాటిని వెంటనే విడుదల చేయాలని అధ్యాపకులు కోరుతున్నారు.

**జూన్ 3 నుంచి తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు**

తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి హాల్ టికెట్లను ఇప్పటికే విద్యాశాఖ విడుదల చేసింది. పదో తరగతి పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. ఫస్ట్ ల్యాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సుల పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు జరగనున్నాయి.

# ఎండ ప్రచండం



**మొదటి పేజీ తరువాయి**

భగ్గుమంటున్నాయి. రికార్డు స్థాయిలో పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల తీవ్రత కారణంగా జనాలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. దీంతో ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పగటి పూట జన సంచారం తగ్గింది. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. పగటి పూట బయటకు రావాల్సి వస్తే వడదెబ్బకు గురి కాకుండా కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మంచిర్యాల జిల్లా భీమారంలో, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 47.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరిమెలపాడు, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా నల్గొండ జిల్లా కేతెపల్లి, ఖమ్మం జిల్లా ఖానాపూర్ హవేలీలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలు జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా బుట్టాపూర్‌లో 46, ఆదిలాబాద్ జిల్లా అర్లీ టీలో 45.7, కొమురం భీం జిల్లా కుంచవెల్లి లో 45.9 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

## హైదరాబాద్‌లోని రెస్టారెంట్లకు "హైజీన్" రేటింగ్స్

**మొదటి పేజీ తరువాయి**




పరిశీలించారు. శుభ్రత, నాణ్యత పాటించని హొటళ్లు, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలోనే రెస్టారెంట్లకు కస్టమర్లపట్ల జవాబుదారీతనాన్ని పెంచడం కోసం నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిని కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీచేయనుంది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ హెడ్ సంపత్ తుమ్మల అధ్యక్షతన 15 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రమాణాలు నగరం అంతటా అమలయ్యేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ రెస్టారెంట్లలో పరిశుభ్రత ప్రమాణాలను పెంచడానికి, ఈ 15 మంది సభ్యులతో కూడిన బృందం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారం కోరింది. దీని కోసం ముందుగా రెస్టారెంట్లలో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు త్వరలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉంది. దీని కోసం ప్రత్యేకంగా కొన్ని వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎన్ఆర్ఏఐ టాస్క్‌ఫోర్స్ సిద్ధమైంది. పరిశుభ్రత గురించి అవగాహన పెంచడంలో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా భావిస్తోంది. ఇప్పటి వరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో చాలా వరకు పరిశుభ్రతా లోపం, ఆహార పదార్థాల్లో నాణ్యత లేమి స్పష్టంగా కనిపించినట్లు తెలుస్తోంది. పాడైపోయి, కాలం చెల్లిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. తెలంగాణ ఆహార భద్రతా విభాగం టాస్క్‌ఫోర్స్ తనిఖీల సమయంలో కూడా వివిధ రెస్టారెంట్లలో కేవలం పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం అందించడంలో సమస్యలను గుర్తించిన తర్వాత ఈ కార్యక్రమాలు చేపట్టారు అధికారులు. వీటిని నగరంలోని అన్ని రెస్టారెంట్లలో అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఈ వర్క్ షాపులు, శిక్షణా కార్యక్రమాలు పూర్తైన తరువాత కూడా పరిశుభ్రత, ఆహారంలో నాణ్యత లేకపోతే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌ల అదనపు ఆదాయానికి కసరత్తు

**మొదటి పేజీ తరువాయి**


దానిపై లెక్కలు వేస్తున్నారు. ఎన్నికల కోడ్ తర్వాత భూముల విలువ పెంపుపై ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వనున్నట్టు తెలిసింది. తర్వాత ఆ ప్రతిపాదనలపై ప్రజల నుంచి అభిప్రాయాలు, ఫిర్యాదులు తీసుకోనున్నారు. ఇందుకు కనీసం నెల సమయం తీసుకుంటారు. పూర్తి స్థాయిలో అంతా ఓకే అని నిర్ధారణకు వచ్చాక భూముల విలువ పెంపును అధికారికంగా ప్రకటించనున్నారు. జులై నెలాఖరులో లేదా ఆగస్టు మొదటి తేదీ నుంచి పెంచే భూముల విలువలు అమల్లోకి వస్తాయని సెక్రేటరియెట్‌లో ఉండే ఉన్నతాధికారి తెలియచేసారు. బహిరంగ మార్కెట్ రేటుకు ప్రభుత్వ మార్కెట్ వాల్యూకు ఎక్కడెక్కడ ఎక్కువ వ్యత్యాసం ఉన్నదనే దానిపై ముందు వివరాలు సేకరిస్తున్నారు. అక్కడ ఎంత పెంచాలి, కొంచెం అటు ఇటుగా ఉన్నదగ్గర ఎంత పెంచాలనే దానిపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తున్నది. రాష్ట్రంలో 2021 జులైలో భూముల విలువలను, స్టాంప్ డ్యూటీ సవరించారు. ఆ తర్వాత మళ్లీ 2022లో భూముల విలువల్లో మార్పులు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం రూ.18,500 కోట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా వస్తాయని అంచనా వేసింది. గతేడాది ఇంతే మొత్తం అంచనా వేయగా రూ.14,300 కోట్లకే పరిమితమైంది. దీంతో ఈ గ్యాప్‌ను పూడ్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ల ఫీజులు పెంచనున్నారు. వివిధ ప్రాంతాల్లో సాగు, సాగేతర భూములకు ప్రస్తుతం వాస్తవంగా ఉన్న విలువ, ఎంత మేరకు పెంచడానికి వీలున్నదనే విషయాలపై స్టడీ చేస్తున్నారు. అపార్టుమెంట్లు, నివాస గృహాలకు సంబంధించి ఇప్పుడు వసూలు చేస్తున్న ధరలు, మార్కెట్‌లో వాస్తవంగా ఉన్న విలువలను కూడా స్టడీ చేస్తున్నారు. అయితే ఇష్టారీతిన కాకుండా ఒక పద్ధతిలో పెంచాలని భావిస్తున్నారు. ఉదాహరణకు జూబ్లీహిల్స్, బంజరాహిల్స్, గచ్చిబౌలి ప్రాంతాల్లో బహిరంగ మార్కెట్ వాల్యూ గజం లక్ష లక్షన్నర రూపాయాలు ఉంది. ఇలాంటి ప్రాంతాల్లో గతంలోనే పెంచిన ప్రభుత్వ మార్కెట్ వాల్యూతో లక్షకు చేరువైంది. ఇప్పుడు దానిని ఇంకొంత పెంచుతారు. ఇలా సంపన్నులు, ఆ స్థాయిలో కొనుగోళ్లు, అమ్మకాలు జరిగే ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ మార్కెట్ వాల్యూ పెంచేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక మిడిల్ క్లాస్ ఏరియాలు, బస్తీల్లో అపార్ట్‌మెంట్లకు బహిరంగ మార్కెట్ వాల్యూలో కనీసం 60 శాతం నుంచి 70 శాతం ప్రభుత్వ మార్కెట్ వాల్యూ ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలిసింది. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలు, పట్టణ ప్రాంతాలు, పారిశ్రామిక ఏరియాలు, దెవలప్‌మెంట్ జరిగే ప్రాంతాలు అంటూ విభజన చేసుకుని మార్కెట్ వాల్యూ సవరించేందుకు సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు. పేపర్ వర్క్ పూర్తి కాగానే కమిటీల వారీగా ఫీల్డ్ విజిట్ చేసి మరోసారి నిర్ధారణ చేసుకోనున్నారు. ఉమ్మడి ఏపీలో 2013లో చివరి సారి ఫీజుల పెంపు జరిగింది. దాని ప్రకారం మార్కెట్ విలువపై రిజిస్ట్రేషన్ ఫీజు 6 శాతంగా ఉండేది. తెలంగాణ ఏర్పాటయ్యాక ఫీజులను 2021లో సవరించారు. స్టాంపు డ్యూటీ 5.5 శాతం, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ 0.5, రిజిస్ట్రేషన్ ఛార్జీలు 1.5 శాతం కలిపి రిజిస్ట్రేషన్ ఫీజు మార్కెట్ విలువలో 7.5 శాతంగా ఉంది. వ్యవసాయ భూములకు ఎకరాకు కనీస ధర రూ.75 వేలు, ఖాళీ స్థలాలకు చదరపుగజం చొప్పున, నివాసాలకు చదరపుఅడుగు చొప్పున కనీస ధర నిర్ణయించి మార్కెట్ విలువ పెంచారు. 2020ః21లో భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.5,260 కోట్ల రాబడి వచ్చింది. 2021 జులైలో మార్కెట్ ధరల సవరణతో 2021ః22లో రూ.12,370 కోట్లకు చేరింది.

ప్రస్తుతం రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాల్లో బహిరంగ మార్కెట్లో భూముల ధరలు రూ.కోట్లలో పలుకుతున్నాయి. ప్రభుత్వ మార్కెట్ ధర మాత్రం ఆ స్థాయిలో ఉండటం లేదు. దీంతో పెద్ద ఎత్తున ప్రభుత్వం రాబడి కోల్పోతున్నదన్న చర్చ వినిపిస్తున్నది. ఈ క్రమంలో ప్రభుత్వం మార్కెట్ విలువ సవరించడం ద్వారా ఖజానాకు రూ.4 వేల కోట్లకు పైగా రాబడి పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

# దోస్త్ తొలి దశ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

**వెబ్ ఆప్షన్లకు జూన్ 2 వరకు అవకాశం**

**కన్వీనర్ ప్రొ. ఆర్ లింబాద్రి ప్రకటన విడుదల**




హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్ తొలి దశ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువు మే 30వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఆ గడువును జూన్ 1 వరకు పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ప్రొ. ఆర్ లింబాద్రి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి జూన్ 2వ తేదీ వరకు అవకాశం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా దోస్త్ ప్రవేశాలను మొత్తం మూడు విడతల్లో నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ప్రతీయేట ప్రవేశాలు కల్పించేందుకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) కౌన్సెలింగ్ నిర్వహిస్తోంది.


**దోస్త్ 2024 కౌన్సెలింగ్ ముఖ్యమైన సమాచారం**

తొలి విడత దోస్త్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పొడిగించిన తేదీల ప్రకారం జూన్ 1 వరకు, వెబ్ ఆప్షన్లు జూన్ 2 వరకు ఇచ్చుకోవాలి. జూన్ 6వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జూన్ 6 నుంచి 13 మధ్య జరుగుతుంది. జూన్ 6 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. జూన్ 18న సీట్లు కేటాయిస్తారు. మూడో విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జూన్ 19 నుంచి 25 వరకు ఉంటుంది. 19 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జులై 2న సీట్లు కేటాయిస్తారు.

## విదేశీ పర్యటనలో మాజీ మంత్రి మల్లారెడ్డి

**2024 అంతర్జాతీయ విద్యా సదస్సులో మాజీ మంత్రి**

**సదస్సులో మల్లారెడ్డి యూనివర్సిటీ స్టాల్ ఏర్పాటు**



తెలంగాణ బ్యూరో, మే 31 (తీన్మార్ న్యూస్): విదేశీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి అమెరికాలో సందడి చేశారు. అమెరికాలో జరుగుతున్న 2024 అంతర్జాతీయ విద్యా సదస్సులో మాజీ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న పెద్ద యూనివర్సిటీలు ఈ సదస్సుకు వచ్చాయని తెలిపారు. చైనా, జపాన్, పోర్చుగల్, భారత్ దేశాల్లో ఉండే వర్సిటీలు వారి వారి స్టాల్స్ ఏర్పాటు చేశారని, కోర్సుల గురించి ప్రెసెంట్ చేస్తున్నారని తెలిపారు. ఇందులో తెలంగాణ నుంచి మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన స్టాల్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇది ఎంతో మంచి విషయమని, పెద్ద పెద్ద యూనివర్సిటీలతో ఎక్స్చేంజ్ ఆఫర్స్, వారి కోర్సులు, న్యూ ఎడ్యుకేషన్ పాలసిని మల్లారెడ్డి యూనివర్సిటీలోకి తీసుకరావాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఐటీ పరిశ్రమలో తెలుగు వాళ్లే అమెరికాలో ఎక్కువగా ఉన్నారన్నారు. ప్రపంచానికి తగ్గట్టుగా యువతను తయారు చేసే డిజిటల్ హెల్త్ లాంటి కొత్త కోర్సులను మల్లారెడ్డి వర్సిటీలో తేబోతున్నట్లు వెల్లడించారు. అమెరికా తర్వాత హైదరాబాదే ఎడ్యుకేషన్‌లో నంబర్ వన్ అవుతదని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనే మల్లారెడ్డి పలు స్టాల్స్‌ను సందర్శించారు.

## తప్పుడు వార్తలపై సర్కార్ సీరియస్

**మొదటి పేజీ తరువాయి**

విషయాన్ని సీఎం గుర్తించినట్టు తెలిసింది. ప్రభుత్వంపై కావాలని దుష్ప్రచారం చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించినట్టు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఈ మధ్య ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వివిధ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలపై విపక్షాలు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు నిఘా వర్గాలు ప్రభుత్వానికి ఓ రిపోర్టు అందించినట్టు సమాచారం. ఎలాంటి ఆధారాలు లేకుండా, కేవలం పనికట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నట్టు ఆ రిపోర్టులో పేర్కొన్నట్టు సమాచారం. అయితే తప్పుడు ప్రచారాన్ని కట్టడి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై సీఎం ఆరా తీస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం త్వరలో న్యాయనిపుణుల సలహాలు తీసుకున్న తరువాత ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని సీఎంఓకు చెందిన ఓ అధికారి వెల్లడించారు. దురుద్దేశంతో ప్రభుత్వంపై తప్పుడు కథనాలు ప్రచురిస్తున్న వ్యక్తులు, సంస్థలపై కేసులు నమోదు చేయాలని అన్ని శాఖల అధికారులను సీఎం ఆదేశించినట్టు తెలిసింది.

**యూట్యూబ్ చానల్‌పై విద్యాశాఖ సీరియస్**

ఈ మధ్య ఓ యూట్యూబ్ చానల్ ప్రచురించిన కథనంపై విద్యాశాఖ సీరియస్‌గా ఉంది. త్వరలో ఆ చానల్ నిర్వాహకులపై కేసు పెట్టేందుకు రెడీ అవుతున్నట్టు తెలుస్తున్నది. ఎలాంటి ఆధారాలు లేకుండా బురద చల్లడమే టార్గెట్‌గా పెట్టుకుని కథనం ప్రచురించారనే అభిప్రాయానికి విద్యాశాఖ వచ్చినట్టు తెలిసింది. ఈ విషయాన్ని కొందరు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా, సదరు సోషల్ మీడియా సంస్థపై కేసు నమోదు చేయాలని సూచించినట్టు సమాచారం.

## దేశ రాజధాని "ఢిల్లీ" లో నీటి కరువు పరిస్థితులు

న్యూ ఢిల్లీ, మే 31 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో నీటి కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. కనీసం వాడుకునేందుకు నీళ్లు లేక జనాలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. అవసరమైనన్ని నీళ్లను సరఫరా చేయలేక ఏకంగా రాష్ట్ర ప్రభుత్వమే చేతులు ఎత్తేసినట్లు తెలుస్తున్నది. ఈ మేరకు కేజ్రీవాల్ ప్రభుత్వం శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నీటి కరువు వచ్చి జనాలు నానా అవస్తలు పడుతున్నారు. కాలనీల్లోకి ట్యాంకర్లు వస్తున్నా అవి ఏమూలకూ సరిపోవడం లేదు. ఒక్క బకెట్ అయినా దొరకుతుందా అని ఆశతో చాలా మంది లైన్లలో ఎదురుచేస్తున్నారు. అంతేకాదు నీటిని జాగ్రత్త పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు కూడా తీసుకుంది. నీటిని వృధా చేస్తే రూ.2వేల వరకు జరిమానా విధిస్తోంది. నిబంధనలను కచ్చితంగా అమలు చేయడానికి ఢిల్లీ సర్కార్ ఒక బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఏదీ ఏమైనా సరిపోయే అన్ని నీళ్లు లేక జనాలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నామనీ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ట్యాంకర్ల ధరలు కూడా అమాంతం పెంచేశారని వాపోతున్నారు. 4వేల నుంచి 5 వేల మందికి ఒక ట్యాంకర్ సరఫరా చేస్తున్నారనీ అవి ఎవరికి సరిపోతాయని నిలదీస్తున్నారు ప్రజలు. ప్రభుత్వ ట్యాంకర్‌కు ఆర్డర్ ఇస్తే 20 రోజుల సమయం పడుతోందనీ ప్రయివేట్ ట్యాంకర్ కోసం వెళ్తే రూ.2వేల వరకు అడుగుతున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ప్రభుత్వం కూడా ఏమీ చేయలేక చేతులు ఎత్తేసింది. చివరకు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఢిల్లీకి నీటిని సరఫరా చేయాలని సుప్రీంకోర్టును కోరింది ఢిల్లీ ప్రభుత్వం. నెల రోజుల పాటు నీటిని అందించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసిన ఢిల్లీ సర్కార్ ఎండల తీవ్రతతో ఢిల్లీకి నీటి అవసరం పెరిగిందని తెలిపింది. రాజధాని అవసరాలను తీర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించింది. ముఖ్యంగా చాణక్యపురి సంజయ్ క్యాంప్ ప్రాంతం, గీతా కాలనీ సహా పలు ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత ఉందని చెప్పింది. ఈ క్రమంలోనే ఒక నెల రోజుల పాటు అదనంగా నీటిని రిలీజ్ చేసేలా హర్యానా, యూపీ రాష్ట్రాలను ఆదేశించాలని తమ పిటీషన్‌లో వేడుకుంది. ఇక ఢిల్లీ సర్కార్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని ఆందోళనలో ఢిల్లీ.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# శాస్త్రీయత లోపం.. పెద్ద శాపం

సార్వత్రిక సమరం పతాక స్థాయికి వచ్చేసింది. సినిమా భాషలో చెప్పాలంటే క్లైమాక్స్ కు చేరుకుంది. అయితే జూన్ 1వ తారీఖు ఓటు వేసే వారు లక్కీఫెలోస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి వరకూ ఎగ్జిట్ పోల్ సర్వే సంస్థలు ఏ పార్టీ ఎక్కడ గెలుస్తుంది మెజారిటీతో అధికారం చేపట్టబోయే పార్టీ ఏమిటో చెప్పేస్తారు. ఎగ్జిట్ పోల్ సర్వే ఎగ్జాట్ గా అంచనా వేస్తుందా అంటే దానికి ఎక్కడా శాస్త్రీయత ఉండదు. ఒక్కో సర్వే సంస్థ ఒక్కో రీతిన సర్వే అంశాలు చెబుతూ ప్రజలను పక్కతోవ పట్టిస్తుంటాయి. ఒకప్పుడు కనీసం 70 శాతమో లేక 80 శాతమో నమ్మశక్యంగా ఉండేవి. మరి ఇప్పుడు రాజకీయ పార్టీలే తమకు అనుకూలంటా ఉండే సంస్థలతో సర్వేలు చేపట్టి చెప్పిస్తున్నారు. అసలు ఫలితాలు వచ్చేసరికి ఖంగు తింటున్నారు. తెలుగు రాష్ట్రాలలో 13న జరిగిన ఎన్నికల తర్వాత 23 రోజులు ఉత్కంఠగా ఎదురుచూడాల్సిన పరిస్థితి. అంటే దాదాపు నెల్లాళ్ల టెన్షన్ అనుభవిస్తూ ఎదురుచూస్తున్నారు. సాధారణ పౌరుల నుంచి సెలబ్రిటీల దాకా అంతా ఉత్కంఠగా ఎదురుచూసేవి ఎగ్జిట్ పోల్ సర్వేలే. మరి అవి ప్రజల విశ్వాసాన్ని ఈ సారైనా చూరగొంటాయా లేదా అన్నది చూడాలి.వాస్తవానికి ప్రీపోల్ సర్వేలకు, ఎగ్జిట్ పోల్ సర్వేలకు పెద్దగా తేడా కనిపించదు. ఎందుకంటే 2003 సంవత్సరం ఆఖరులో జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్, రాజస్తాన్ ఎన్నికలలో బీజేపీకి అనుకూల ఫలితాలు రావడంతో ఇండియా షైనింగ్ నినాదంతో 2004 కేంద్రంల బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లింది. అయితే బీజేపీకి అనుకూలంగా అప్పటి ఫలితాలు రావడంతో ఇండియా షైనింగ్ నినాదంతో 2004 కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లింది. అయితే అప్పట్లో బీజేపీ మిళితమైన ఎన్టీఏ కూటమికి 240 నుంచి 250 స్థానాలు వస్తాయని మెజారిటీ పోల్స్ ప్రకటించాయి. అయితే ఫలితాలు మాత్రం తారుమారయ్యాయి. ఎన్టీయే కూటమి కేవలం 187 స్థానాలకే పరిమితమయింది. ప్రీ పోల్ సర్వేలకు, ఎగ్జిట్ పోల్ అంచనాలకు పెద్ద వ్యత్యాసం కనిపించదు. 2003 చివర్లో జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూల ఫలితాలు రావడంతో ఇండియా షైనింగ్ నినాదంతో 2004 కేంద్రంలో బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లింది. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి 240?250 నుంచి స్థానాలు సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించగా ఫలితాలు రివర్సయ్యాయి. ఎన్‌డీఏ 187కే పరిమితమైంది. ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాట్ గా అంచనాలు వేయలేకపోవడంతో దాదాపు 70 స్థానాలలో ఫలితాలు వ్యతిరేకంగా వచ్చాయి. 2014 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కూడా బీజేపీ సొంతంగా స్పష్టమైన మెజారిటీ సాధించబోతోందని ఎగ్జిట్ పోల్స్ అన్నీ దాదాపు అంచనాలు వేశాయి. కానీ అవి ఊహించిన రీతిలో మెజారిటీ స్థానాలు బీజేపీ దక్కించుకోలేకపోయింది. 2016 చివర్లో మోదీ సర్కార్ పెద్ద నోట్లను రద్దు చేశాక సామాన్య జనం ఎంతలా ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలిసింది. అయితే జనం కసిగా ఈ సారి జరగబోయే ఎన్నికలలో ఎన్టీఏ కూటమి సరైన గుణపాఠం చెబుతారని అంతా అంచనాలు వేశారు. ఆ వెంటనే జరిగిన 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తల్లక్రిందులయ్యాయి. హంగ్ వస్తుందని చాలా సంస్థలు తమ అంచనాలను ప్రకటించాయి. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పని నిరూపిస్తూ బీజేపీ ఏకంగా 300 స్థానాలు తన సొంతం చేసుకుంది. ఎన్నికల్లో ఎవరికి ఓటేసే అవకాశం ఉందంటూ ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకుని రూపొందించేవి ఒపీనియన్ పోల్స్. ఓటేసి పోలింగ్ బూత్‌ల నుంచి తిరిగి వెళ్లే ఓటర్లను ప్రశ్నించి వేసే అంచనాలే ఎగ్జిట్ పోల్స్. ఒపీనియన్ పోల్స్ ఫలితాలను ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ముందు వరకు ప్రకటించవచ్చు. తుది దశ పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసుకోవచ్చు. చాలావరకూ ఒపీనియన్ పోల్స్ అంచనాలు తల్లక్రిందులు కావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అంచనాలల తప్పులు ఎంత తక్కువగా ఉంటే ఫలితాలు అంత కచ్చితంగా దగ్గరగా ఉంటాయి. 1999 లోక్ సభ ఎన్నికలలో ఒపీనియన్ పోల్స్ అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య 20 సీట్లు తేడా వచ్చాయి. 2009 ఎన్నికలకు వచ్చేసరికి ఈ గ్యాప్ 25 నుంచి 60 స్థానాలకు పెరిగింది. 2014 సంవవ్సరానికి వచ్చేసరికి 50 నుంచి 100 సీట్ల వరకూ తేడాలొచ్చాయి. అలా ఒక్కో పార్టీ/కూటమికి వచ్చే స్థానాలను లెక్కగడుతుంటాయి. ఇది కాలం చెల్లిన పాత విధానమని నిపుణులు అంటున్నారు. పోలింగ్ ఏజెన్సీలు సర్వేకు కావాల్సిన బలమైన వసతులు లేకపోవడం కూడా అంచనాల్లో తప్పులు పెరగడానికి కారణం.ప్రతి నియోజకవర్గం నుంచి శాంపిల్ సైజు వీలైనంత ఎక్కువగా ఉండాలి. ఇందుకు భారీగా సిబ్బంది, నిధులు, సమయం కావాలి. కానీ మన దగ్గర పోల్ ఏజెన్సీలకు ఈ వనరుల్లేవు. పార్టీల సంఖ్య ఎంత ఎక్కువగా ఉంటే, ఫలితాల అంచనాలు అంత కష్టమవుతాయని సీఎస్‌డీఎస్ సైతం చెబుతోంది. 2014 ఎన్నికలలో 464 పార్టీలు పోటీ చేశాయి. 1998తో పోలిస్తే ఇది రెట్టింపు. పోలింగ్ ఏజెన్సీలు పోటాపోటీగా పెరుగుతున్నాయి. దాంతో చాలా శాస్త్రీయంగా పోల్ సర్వేలు నిర్వహించకుండానే ఫలితాలు వెల్లడిస్తున్నాయి. సర్వే అంచనాలు ఎందుకు తప్పాయని చాలా పోలింగ్ ఏజెన్సీలు విశ్లేషణను చేసుకోవడం లేదు. పైగా సర్వే ఫలితాలను ఎలా రూపొందించారో ఆధారాలను కూడా వెల్లడించడం లేదు. ప్రీ పోల్ అంచనాలకు సంబంధించి జవాబుదారీ లేకపోవడం కూడా సమస్యకు కారణమే.




# లుంభ తండా అమ్మ ఆదర్శ కమిటీలు అవకతవకలు

**- జైశ్రీరామ్ సంఘం లీడర్ ను అధ్యక్షురాలుగా కాదని సభ్యురాలిని నియమించిన వైనం**



గరిడేపల్లి, మే 31(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న శీతల తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన లుంభా తండా గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏపిఎం, హెచ్ఎం ఇద్దరు కలిసి వాళ్ల ఇష్టరాజ్యంగా గ్రామంలో జైశ్రీరామ్ మహిళా సంఘం లీడర్ ను కాదని సంఘం సభ్యురాలు అయిన వ్యక్తిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో చైర్మన్ గా నియమించి వారే స్వయానా పాఠశాలకు అభివృద్ధికి వచ్చిన నిధులను వారే స్వయంగా పనులు చేయిస్తున్నారని ఆ గ్రామ జైశ్రీరామ్ మహిళా సంఘం అధ్యక్షురాలు సంఘం సభ్యులు అందరూ కలిసి శుక్రవారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశలో అధికారుల ముందు ఆందోళనకు దిగారు. ఏపీఎం ను మాకు న్యాయం చేయాలని కోరగా ఏపీఎం తన బైక్ ను వదిలేసి ఏం చేసుకుంటారు చేసుకోండి అని మహిళలపై అసభ్యకరంగా మాట్లాడి వెళ్లిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో మహిళా సంఘం సభ్యురాలు లీడర్ ను నియమించాలని ప్రభుత్వం ఆదేశిస్తే వీరు మాత్రం వారి ఇష్టరాజ్యంగా సంఘంలో ఉన్న ఒక సభ్యురాలని వారే నియమించుకొని ఆ సభ్యురాలి పేరు మీద పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయంపై గ్రామస్తులు వారిపై ఆందోళనకు దిగి మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఏపీఎం మీద కంప్లైంట్ ఇచ్చినారు. తక్షణమే ఆ జై శ్రీరామ్ సంఘసభ్యురాలును తొలగించి సంఘం లీడర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చైర్మన్గా నియమించాలని పాఠశాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ కి ఇతరతాధికారులకు లెటర్ పూర్వకంగా రాసిచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యురాలు మహిళా సంఘం లీడర్ తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ మూడు హాస్టల్లు




రాజాపేట, మే 31((తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలో మూడు హాస్టల్లు ఉండగా గతంలోనే అవి మూతపడ్డాయి. విద్యార్థుల సంఖ్య లేనందున ఈ పరిస్థితి నెలకొంది. పది సంవత్సరాల నుండి హాస్టల్లో మూతపడి ఉండడంతో అద్వానంగా తయారయ్యాయి. పశువుల కొట్టాలుగాను, తాగుబోతులకు అడ్డాగాను, ఆకతాయిలా కేంద్రంగా కొనసాగుతున్నాయి. పారుపల్లిలో ముందుబాటను ఏకంగా ఓ రైతు దున్నేసి పంటను పండించు కుంటున్నాడు. హాస్టల్ గదిలలో పశువులను కట్టేసి పాకగా మార్చుకున్నాడు. మరికొందరు పోకిరీలు మద్యం సేవించేందుకు పేకాట ఆడుకునేందుకు స్థావరంగా ఏర్పాటు చేసుకున్నారు. రాజపేటలో హాస్టల్ మూతపడి ఉండడంతో శిథిలావస్థకు చేరుకొని ఇబ్బందికరంగా మారింది. రఘునాథపురం హాస్టల్ పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. కేవలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల కొనసాగుతుండగా అందులో 620 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మూతపడ్డ మూడు రాష్ట్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువు...

**- అందుబాటులో లేని మంచి నీరు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు,టెంట్లు**

**- మౌలిక వసతులు కల్పించాలి**

**- బచ్చలకూరి రామకృష్ణ**



గరిడేపల్లి, వే 31(తీన్మార్ న్యూస్): రామచంద్రపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రపురం మల్లయ్యగూడేం గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కూలీలకు స్థానిక ప్రభుత్వ అధికారులు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు అయిన టెంట్లు మంచినీరు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో లేవని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ హయంలో దేశ వ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలకు ఉన్న గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిన విషయం మనందరికీ తెలిసిందే అని కాని ఈ ఉపాధి హామీ పథకం కిందా పని చేస్తున్న చోట ఈ ఉపాధి కూలీలకు స్థానిక అధికారులు కనీస వసతులైన మంచినీరు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో ఉంచాలి అని రామచంద్రపురం గ్రామానికి చెందిన యువజన నేత బచ్చలకూరి రామకృష్ణ ఒక పత్రిక ప్రకటన ద్వారా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న చోట శ్రామికులకు త్రాగడానికి మంచి నీరు అందుబాటులో ఉండటం లేదని నేడూ ఎండలు విపరితంగా ఉంటున్నాయని అందువల్ల ఈ ఉపాధి హామీ పని చేస్తున్న మద్య వయస్సు కలిగిన వారు ఈ ఎండ తీవ్రతకు దహం వేసి మంచి నీళ్ళు అందుబాటులో లేకపోవడంతో పని చేసిన శ్రామికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అని అంతే కాకుండా ఇట్టి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు సేద తీరుటకు దగ్గర సరైన టెంట్లు లేకపోవడం ఇట్టి ఉపాధి హామీ పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు ఎదైనా జరగరాని సంఘటన జరిగినప్పుడు అక్కడ అందుబాటులో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. గరిడేపల్లి మండల ఉపాధి హామీ గరిడేపల్లి మండల అధికారులు స్పందించి ఇప్పటికైనా ఈ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు త్రాగడానికి మంచి నీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, టెంట్లు అందుబాటులో ఉంచే విధంగా సహాయసహకారాన్ని అందించాలని బచ్చలకూరి రామకృష్ణ కోరారు.

# భర్త వేధింపులు తాళలేక మహిళా ఆత్మహత్య

గరిడేపల్లి, మే 31(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, కుతుబ్షాపురం లో మహమ్మద్ ఫర్జానా అనే మహిళ గురువారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచార వివరాలు ఇలా ఉన్నాయి. గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ ఫర్జానా తన భర్త మహమ్మద్ బాబా గత కొంతకాలంగా మృతురాలిని శారీరకంగా మానసికంగా వేధిస్తుండడంతో అతని వేధింపులు భరించలేక జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పెన్ పహాడ్ మండలం, పొట్లపహాడ్ గ్రామానికి చెందిన మృతురాలి తల్లి సయ్యద్ సైదా బీ ఫిర్యాదు మేరకు ఆమె భర్త పై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందనీ ఎస్ఐ ఈట సైదులు తెలిపినారు. మృతురాలికి ఇద్దరు కుమారులు కలరు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసిన కేసీఆర్

**– వ్య. కా. సం, నేత ధనుంజయ నాయుడు**



మఠంపల్లి, మే 31(తీన్మార్ న్యూస్): ఫోన్ టాపింగ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేశారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన మఠంపల్లి మండలసిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య,ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ నాయకుడు ఊదర వెంకన్నతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో ఉన్న తనను ఎవరూ కూడా చిన్న విమర్శ చేయరాదని, చేసిన వాళ్ళ ఫోన్ టాపింగ్ చేసి తన పరిపాలను అత్యంత ఆటవికంగా కొనసాగించాడని ఇవాళ అత్యంత ఉన్నతాధికారులు ఊచల లెక్క పెట్టడం కేసీఆర్ పుణ్యమే అని, ఇది ఆయన రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం అని, రాజకీయంగా తన ప్రత్యర్థులను ఎదుర్కొనలేక అడ్డదారిలో దొడ్డిదారిలో అధికారాన్ని కొనసాగించాలనే తహతహలో ఇలాంటి దిగజారుడుతనానికి కేసీఆర్ లాంటి ఉద్యమకారుడు పాల్పడడం చూస్తుంటే రాజకీయాల మీదనే ప్రజలకు ముఖ్యంగా యువతకు ఏవగింపు కలుగుతుందని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ మరియు హరీష్ రావు మౌనం వీడాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆయుర్వేద వైద్యం పేరుతో జోరుగా పైసాల వసూలు

**– సోషల్ మీడియా అసత్య ప్రచారాలతో అమాయకులను మోసం చేసే కేటుగాళ్లు**

**– మోసపోతున్న ప్రజలు..!**

**– నిద్రావస్థలో ప్రభుత్వ అధికారులు**





వనపర్తి ప్రతినిధి, మే 31(తీన్మార్ న్యూస్): మానవసేవే మాధవసేవ అంటూ ఆయుర్వేద వైద్యం పేరుతో కొత్తకోట పట్టణ కేంద్రంలో చెట్ల ఆకులు మూలికలతో తయారు చేసిన మోటు నాటు మందులు అమ్ముతున్న కలియుగ కలెక్షన్ల రాముడు బాధితుల నుండి వేలకు వేలు వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆదాయమే ధ్యేయంగా కలెక్షన్ల కోసం తయారు చేసిన మందులతో మోకాళ్ల నొప్పులు, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు నయమవుతున్నాయని వీడియోలు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుండి ఒక్కసారిగా జనాలు పోటెత్తారు. కొందరు కీటుగాళ్లు ఆయుర్వేద ఔషధాలలో స్వర్ణ భస్మం ఉపయోగించి సర్వరోగలు నయం చేస్తామని మోసాలకు పాల్పడుతుంటే ఈ వైద్యుడు మాత్రం చెట్ల ఆకులు మూలికలతో తయారు చేసిన మందులకు మాత్రమే డబ్బులు తీసుకుంటున్నామంటూ ప్రతిరోజు వందల మంది బాధితులతో వేలకు వేలు వసూలు చేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారని అంటున్నారు. అయితే ప్రస్తుత కాలంలో రసాయన ఎరువులతో నాణ్యతలేని ఆహార ఉత్పత్తుల వల్ల యాభై యాభైఐదు.. అరవై అరవైఐదు సంవత్సరాలు వయసు మీద బడినవారికి నరాల బలహీనతలు, కీళ్లు మోకాళ్ల నొప్పులు వస్తుంటాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. వయసు పెరిగే కొద్దీ వచ్చే మోకాళ్ల నొప్పులకు ఏ మందులు శాశ్వత పరిష్కారం చూపవని అవి కేవలం కొద్దిరోజులకు మాత్రమే ఉపశమనం కలిగిస్తాయని పేర్కొంటున్నారు. ఇది తెలియని చాలామంది అమాయక ప్రజలు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ నాటు వైద్యం చేసే కేటుగాళ్ల చేతుల్లో వేలకు వేల రూపాయలు దారపోస్తూ మోసపోతున్నట్లు పేర్కొంటున్నారు. కావున ప్రజలు సోషల్ మీడియాలో వచ్చేటువంటి వీడియోల అసత్య ప్రచారాలను చూసి మోసపోవద్దని అంటున్నారు. ఏదేమైనాప్పటికీ నాటు మందుల పేరుతో మోసం చేస్తున్నటువంటి కేటుగాలను అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ అమాయక ప్రజలను బలి చేయడం సరికాదని, ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2000-2001 బ్యాచ్



యాచారం, మే 31(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, నంది వనపర్తి పూర్వ విద్యార్థులు 2000-20001 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు,23 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సాయి శరణం గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థిని, విద్యార్థులు చదువు నేర్పించిన గురువులు ఆనాటి స్మృతులు, చిన్ననాటి అల్లరి చేష్టలను, టీచర్ కొట్టిన బెత్తం దెబ్బలను, ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేసారు. ఒకవైపు 23 సంవత్సరాల తర్వాత కలవడం శుభ పరిణామం అని ఆనందభాష్పాలతో సంతోషాన్ని, వ్యక్తపరిచారు. అలాగే భవిష్యత్తులో తరచుగా కలుసుకుని కష్టాలలో ఉన్న స్నేహితులకు సహాయ సహకారాలు అందించాలని, జీవితంలో ఏదో ఒక మంచి పని చేసి జీవితానికి సార్థకతగా నిలవాలని ఆశిస్తున్నాం. గురువు చెప్పిన సూక్తులు సమాజం లో చదువు ముఖ్యం అలాగే సంస్కారం కూడా అవసరమే అని గురువులు విద్యార్థులకు మరొకసారి హితబోధ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో 2000-2001 పూర్వ విద్యార్థులు, గురువులు తధితరులు పాల్గొన్నారు.

# గడుపులోపు పనులు పూర్తి చేయాలి

**– వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్**



ఆత్మకూర్, మే 31(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా అక్కడ జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు దుస్తులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు.జూన్ 8వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికార యంత్రాంగం, ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఆవిర్భావ వేడుకల్లో కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించాలి

**– బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్**



రాజపేట, మే 31(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించి గౌరవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో ప్రతి గ్రామంలో, పట్టణాల్లో కుల సంఘాలు, ప్రజాసంఘాలు, జాయింట్ ఆక్షన్ కమిటీలుగా ఏర్పడి కులవృత్తులను కూడా భాగస్వామ్యం చేసి రాష్ట్ర సాధన ఆవశ్యకతను ఇప్పి చెప్పడంలో ప్రధాన భూమిక వహించిన నేపథ్యంలో ఆయా సంఘాల ప్రతినిధులను గౌరవించి ఆ వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచడానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రాజాపేట లో పూసిన “మే” పుష్పం



రాజపేట, మే 31(తీన్మార్ న్యూస్) మండల కేంద్రమైన రాజపేటలోని రైతు రేగు సిద్ధులు పెరట్లో “మే”పుష్పం పూసింది. ఇంటి ఆవరణలో పెరట్లో వివిధ రకాల పూల మొక్కలు పెంచు తున్న రేగు సిద్ధులు అరుదైన మే పుష్పం వికసించే మొక్కను కూడా పెంచుతున్నాడు. దీంతో మే మాసంలో పూసే పువ్వులు పూసాయి. చూసేందుకు గ్రామస్తులు వివిధ ప్రాంతాల వారు అధిక సంఖ్యలో రైతు సిద్దులు ఇంటికి వస్తున్నారు. “మే” పుష్పం ప్రాముఖ్యతను ఈ సందర్భంగా రేగు సిద్ధులు వారికి వివరించారు. పూల మొక్కలను పెంచుతున్న సిద్ధులను పలువురు అభినందించారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన మున్సిపల్ కార్మికులను పరామర్శించిన నాయకులు




జవహర్ నగర్, మే 31(తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మున్సిపల్ కార్మికులు రవి, నరేష్లు ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ, ఏఐఎస్టియూ నాయకులు అన్నారు. ప్రమాదానికి గురై హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మున్సిపల్ కార్మికులను గురువారం ఏఐఎస్టీయూ నాయకుడు శివబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ రవి, నరేష్లు రోడ్డు ప్రమాదానికి గురికావడం దురదృష్టకరమని, రవి కుడిచేయి పూర్తిగా కోల్పోవడం కలిచివేసిందని అన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాలకు కార్మిక సంఘాలు అండగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.




# విత్తనాల అక్రమ రవాణా, నిలువల అడ్డుకట్టకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఐపిఎస్**
**- నకిలీ విత్తనాల పై పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారుల టాస్క్ ఫోర్స్ తో ఆకస్మిక తనిఖీలు**
**- అక్రమ రవాణాకు జిల్లా వ్యాప్తంగా ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు**
**- మండలాల వారిగా విత్తన షాపులను తనిఖీ చేస్తున్న బృందాలు**



వనపర్తి ప్రతినిధి, మే 31(తీన్మార్ న్యూస్): విత్తనాల అక్రమ రవాణాలను, అక్రమ నిలువలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ ఆకస్మిక తనిఖీల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఐపిఎస్ తెలిపారు. విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా పట్టణంలోని విత్తన గోడౌలను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విత్తనాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, అక్రమ నిలువలు జరగకుండా అడ్డుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విత్తన గోడౌన్స్ వద్ద అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానంగా గోడౌన్స్ నందు ఎటువంటి నకిలీ విత్తనాలు లేకుండా విత్తన సంచులను పరిశీలించి తనిఖీ చేస్తరు నిలువల ప్రతి ఒక్క రాకపోకలను, సమయం, తేదీ, పేరుతో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అడ్డుకోవడానికి మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నకిలీ విత్తనాల అడ్డుకట్టకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నకిలీ విత్తన వ్యాప్తిని అడ్డుకుంటున్నట్టు తెలియజేశారు. ప్రజలు, రైతులు అక్రమ నిలువలపై, రవాణాపై, నకిలీ విత్తన తయారీపై ఎటువంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందాల ఏర్పాటు**



ములుగు, మే 31 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయిలో 2 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

**వదంతులు నమ్మవద్దు**

కొంతమంది విత్తన కంపెనీలు, వ్యాపారం నిమిత్తం తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఏ రకమైన పత్తి విత్తనలైన దిగుబడి ఒకే రకంగా ఉంటుంది. సాగు పద్ధతులు భూమి లోపల ఉన్న బలం ఆధారంగా పంట దిగుబడి ఆధారపడి ఉంటుంది. రకాలను బట్టి కాదు. అన్ని రకాల పత్తి విత్తనాలు మంచివే. విత్తనాలు కొన్న వెంటనే ఇంటి లోపల భద్రపరుచుకోవాలి. ఎండవేడికి పెట్టరాదు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు ములుగు, ఏటూరు నాగారం, విత్తన ధ్రువీకరణ అధికారి పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీపాల్ 7288894761, ఏటూరు నాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్ 7288894766, ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించినహోవారి వివరాలు గోప్యంగా ఉంచబడును. వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికిహో తోడ్పడగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళా తోరణం, చార్మినార్ లను తొలగించొద్దు


**- తెలంగాణా ఉద్యమకారుడు, సయ్యద్ కలామ్ పాష**



ఆత్మకూర్, మే 31(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం, చార్మినార్లను తీసివేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదు అని ఆ రెండు చిహ్నాలను అందులో ఉంచాలని తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ కలామ్ పాష డిమాండ్ చేశారు. గొప్ప చరిత్ర ఉన్న చిహ్నం కళాతోరణం అని, ఒకప్పుడు వరంగల్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు ఈ ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించించారనీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన కాకతీయలకు గుర్తింపుగా కళాతోరణం నిలిచిందని, కాకతీయుల పాలన వైభవాన్ని చాటిచెప్పే చిహ్నం అన్నారు. అంతేకాక సుమారు 200 ఏండ్లు పాలించిన కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, చారిత్రక కట్టడాలు, దేవాలయాల ఘన చరిత్ర, పాలన వైభవం అంతా కళాతోరణంలో పూసగుచ్చినట్టుగా ఉన్నదని పేర్కొన్నారు. ఓరుగల్లు చారిత్రక ప్రాధాన్యానికి కళాతోరణం చిహ్నంగా నిలిచిందని అన్నారు. కళాతోరణం తొలగింపుతో ఓరుగల్లుకు ఉన్న గొప్ప చారిత్రిక గుర్తింపు మాయం కావడంతోపాటు ప్రాధాన్యం తగ్గుతుందనీ, అలానే హైదరాబాద్ అంటేనే చార్మినార్ అని గుర్తుకొస్తుందని, గతంలో చార్మినార్ కు 400 ఏండ్లు నిండిన సందర్భంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు చేసిందనీ మరి ఈనాడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోగో నుండి తీసివేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ లను రాజముద్ర నుంచి తొలగించే ప్రభుత్వ నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం అమరవీరుల స్థూపం, బతకమ్మ పెట్టాలనుకుంటే ఉన్న వాటిని తీయకుండా పెట్టవచ్చని ఎవరికి అభ్యంతరం ఉండదన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడూ ప్రజల ఆమోదయోగ్యంగా ఉండాలె తప్ప ప్రజా వ్యతిరేకంగా ఉండకూడదు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పదాన్ని తొలగిస్తూ టీజీ మారుస్తూ ఆర్డినెస్ జారీచేసిన ఏ ఉద్యమకారుడు వ్యతిరేకించలేదని టీజీ అనే పదం తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు పై ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనే పేర్లను మారుస్తూ తెలంగాణ ప్రభుత్వమని ఆంధ్ర బ్యాంక్ అనే పదాన్ని తెలంగాణ బ్యాంకుగా టిజి బ్యాంక్ మారుస్తూ బస్సులపై ఏపీ ఆర్టీసీ పేరును టి జి ఆర్ టి సి గా రాసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాంది పలికారు. గోడలపై కల్వర్టులపై జై తెలంగాణ జై జై తెలంగాణ అని నినాదం గోడలపై వాల్ రైటింగ్ చేయించినందుకు అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నన్ను అరెస్టు చేయడం కేసులు పెట్టి బైండ్ ఓవర్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలపై వాహనాలపై టీఎస్ బదులుగా టీజీ మారుస్తూ ప్రభుత్వం ఆర్డినెస్ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

# ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**- రైతులు అధైర్య పడవద్దు**
**- నకిలీ విత్తనాల పై ప్రత్యేక క్లూస్ టీం**



ఆత్మకూర్, మే 31(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక ఫర్టిలైజర్ షాపులను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులోనే స్టాక్ రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి 14,351 మెట్రిక్ టన్నుల విత్తనాలు వచ్చాయని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, గ్రామాలలో ప్రైవేటు నకిలీ విత్తనదారులు వచ్చి ప్రచారం నిర్వహించి తక్కువ ధరతో ఎక్కువ పెట్టుబడితో కూడిన విత్తనాలు అని చెప్పి అమ్ముటకు ప్రయుత్నిస్తుంటారు. రైతులు



మోసపోకుండా, వారిని నివారించేందుకు మండల స్థాయిలో వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వారు నిరంతరం పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలను అమ్మిన వారి పై పీడియాక్టీవ్ కేసు నమోదు చేస్తామని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవంలో ఉద్యమకారులను సన్మానిస్తాం

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



హన్మకొండ, మే 31 (తీన్మార్ న్యూస్): హన్మకొండ శ్రీరస్తు బంకెట్ హాల్, రెండవ ఫ్లోర్ (ఫుడ్ ఆన్ ఫైర్) నయీం నగర్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్టీలకతీతంగా ఉద్యమకారులను సన్మానిస్తున్నాం. జూన్ 3 న హంటర్ రోడ్ లోని డికన్వెన్షన్ హాల్ లో ఉద్యమకారులను సన్మానించడం జరుగనుంది. ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తిస్తాం. ఎవరిని నిర్లక్ష్యం చేయకుండా కమిటీ సభ్యులు ఉద్యమకారులను గుర్తిస్తుంది. ఒక వేళ పొరపాటున మిస్సయిన ఏం.ఎల్.ఏ. క్యాంప్ ఆఫీస్ లో ఎన్రోల్ చేయించగలరు. తెలంగాణా ఉద్యమ పోరాటంలో కాంగ్రెస్ వెనక ఉండి ఏవిధంగా పోరాటం చేసిందో మీకు తెలుసు అలాగే యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణా కోసం ముందుండి పోరాటం చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను ఆదుకుంటామని ఏదయితే హామీ ఇచ్చామో అ హామీని నెరవేరుస్తాం. అందులో భాగంగానే జూన్ 2 నుండి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు వరంగల్ పశ్చిమ, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హంటర్ రోడ్ లోని డి-కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తున్నాం. ఉద్యమకారులను సన్మానించుకుందాం వారిని గౌరవిన్చుకుందాం. రాజాకీయ పార్టీలకు అతీతంగా అందరిని ఆహ్వానించం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాకతీయ ఉత్సాలు నిర్వహించడం జరిగింది. గతంలో కాకతీయ ఉత్సవాలకు రెండు కోట్లు సరిపోవడం లేదు అని కోట్లడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎవరు కూడా కాకతీయ ఉత్సవాల గురించి మాట్లడనే లేదు వరంగల్ సెంట్రల్ జైలు ను కూలగొట్టి వేరే చోటికి తరలించినప్పుడు ఎవరు మాట్లాడలేదు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ జోన్ తీసేసి భద్రాద్రి లో కలుపుతుంటే, ఆర్.టి.సి. టైర్ రి ట్రే డింగ్ సంస్థ తరలించినప్పుడు ఎవరు మాట్లాడని వీరు మలి దశ ఉద్యమం ప్రారంభిస్తామని కే.టి.ఆర్. మాజీ ఏం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ అనడం విడ్డూరంగా ఉంది. రాష్ట్ర చిహ్నములో కాకతీయ కళాతోరణం తీసేస్తున్నారని గగ్గోలు పెడుతున్న నాయకులు మీకు కలతోరణం మీద అంత ప్రేమ ఉంటె మరి గత 10 సంవత్సరాల నుండి కాకతీయ ఉత్సవాలు ఎందుకు నిర్వహించలేదు. ఏ రాజకీయ పార్టీ నాయకుల పిల్లలు బలి కాలేదు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణా వస్తే తమ బతుకులు బాగు పడుతాయన్న ఉద్దేశంతో స్వచ్చందంగా ఉద్యమంలో పాల్గొని పోరాటం చేసారు. చరిత్ర చూస్తూ వచ్చింది మీరు ఉద్యమకారులను ఏవిధంగా ఆదుకున్నారో ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వండి, ఒకరిని ఒకరు గౌరవించుకోండి, వీరు ఇంకా అధికారములో ఉన్నట్టు ఫీలవుతూ మాట్లడుతున్నారు. ప్రజలను సెంటిమెంట్ తో కొడుతూ ప్రజలను మోసం చేస్తూ అర్థం పర్థంలేని మాట్లాడు మాట్లాడుతున్నారు. ప్రజలు మొన్నటి ఎన్నికల్లో మిమ్ములను తిరస్కరించారు అది గుర్తు ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అబుబాకర్, పుల్లూరి సుధాకర్, బోడా దిన్న, రహీమున్నిసా బేగం, నారాయణ రెడ్డి, దారం జనార్ధన్, జై సింగ్ రాథోడ్, సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, మంద వీరస్వామి, చెల్లా రాజేంద్ర ప్రసాద్,. గోపాల్ రెడ్డి రిటైర్డ్ ఎన్.జి.ఓ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పొరపాట్లు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**లెక్కింపుకు 22 రౌండ్స్ , 22 టేబుల్స్ ఏర్పాటు**



ములుగు, మే 31 (తీన్మార్ న్యూస్): జూన్ 4వ తేదీన మహబూబాబాద్ లో జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా తో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, తొందరపడి పొరపాట్లు చేయరాదని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 4వ తేదీన సమయ పాలన పాటిస్తూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, సిబ్బందికి సంబంధించిన సిట్టింగ్ అరెజ్మెంట్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, సిలింగ్ సిబ్బంది ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిబ్బందికి అదనపు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, కంట్రోల్ యూనిట్లలోని ఓట్ల కౌంటింగ్, వివిపాట్ స్లిప్పులు కౌంటింగ్ విధి విధానాలను వివరించి కౌంటింగ్ సిబ్బంది నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని తెలియజేస్తూ పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఖచ్చితంగా అనుసరించాల్సిన నిబంధనలు గురించి కూలంకషంగా వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, ములుగు తహసిల్దార్లు విజయభాస్కర్, రవీందర్, ఎలెక్షన్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## – జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే




భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 31(తీన్మార్ న్యూస్): నకిలీ విత్తనాలు అమ్మినా, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవన్నారు. శుక్రవారం నాడు చౌటుప్పల్ లోని ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాప్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇన్వాయిస్ బిల్లులు, పత్తి, వరి విత్తనం ప్యాకెట్లను పరిశీలించి దాని లోని లాట్ నంబర్స్, ఇన్వాయిస్ లు ఎక్కడినుండి తెచ్చారు, డీలర్ షిప్ వివరములు, రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాలు అన్ని క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన డీలర్లు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకి విక్రయించాలని, అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు విత్తనాలు కొన్న తర్వాత రసీదులు ఇవ్వాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో డీలర్లు అనుమతి లేని విత్తనములు, నకిలీ విత్తనములు, ప్యాకింగ్ చేయకుండా లూస్ గా ఉన్న విత్తనములు రైతులకు అందుబాటులో ఉంచకూడదని తెలిపారు. అలాగే రైతులు కూడా తప్పనిసరిగా లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొన్న దానికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, సీజన్ అయిపోయే వరకు బిల్లులను, విత్తన ప్యాకెట్లని భద్రపరచుకోవాలని కోరారు. అదే విధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన బ్యాగు మీద విత్తన తయారీ తేదీ, గడువు తేదీలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని, బీటీ టు పత్తి విత్తనాలు అన్ని రకాలు ఒకే రకమైన దిగుబడిస్తాయి కాబట్టి రైతులు దయచేసి ఒకే రకం పత్తి విత్తనాలు డిమాండ్ చేయకుండా నచ్చిన విత్తనాలను తీసుకోవాల్సిందిగా సూచించారు. గ్రామాల్లో ఎవరైనా లూజు పత్తి విత్తనాలు ఎటువంటి ప్యాకింగ్ లేకుండా ఉండే విత్తనాలను, బీటీ త్రీ పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వారి దగ్గర కొనకూడదని, ప్రభుత్వ అధికారులకు అటువంటి నకిలీ విత్తనాలపై సమాచారం ఇవ్వాలని, రైతులు కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 7288878404 ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లాలోని 240 విత్తన డీలర్లను, గోదాములను విస్తృతంగా తనిఖీ చేయుటకు నాలుగు సీడ్ స్క్వాడ్ బృందాలతో పాటు ప్రతి మండలంలో మండల వ్యవసాయ అధికారి, తాసిల్దారు, పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో మండల స్థాయి తనిఖీల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నకిలీ విత్తనాలు రాకుండా, అలాగే డీలర్లు గారిని డిస్ట్రిబ్యూటర్లు కానీ పత్తి విత్తనాలు, ఇతర విత్తనాలను బ్లాక్ మార్కెట్ చేయకుండా, విత్తనాల కొరత చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అధికారులు పాల్గొన్నారు.



# జవాబు పత్రాలు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ డిమాండ్







హన్మకొండ కేయు, మే 31 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో జవాబు పత్రాలు అమ్ముకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగటమాడుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జవాబు పత్రాలు అమ్ముకుంటున్న వారి వెనకాల ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని శుక్రవారం అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎగ్జామినేషన్ బ్రాంచ్ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా పరీక్షల జవాబు పత్రాలు అమ్ముకుంటూ యూనివర్సిటీ పరువు తీస్తున్న కాకతీయ యూనివర్సిటీ దినసరి కూలీల పైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంతో మంది విద్యార్థులు కష్టపడి చదువుకొని పరీక్షలు రాస్తుంటే కొంతమంది విద్యార్థులు అడ్డదారిగా పాస్ కావాలని చూస్తున్నా వారికి దినసరి కూలీలు డబ్బుల కోసం జవాబు పత్రాలు అమ్ముకుంటూ నిజాయితీగల విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం జరిగిందని ఒక జవాబు పత్రం ఐదు వేయిల రూపాయలకు అమ్ముకోవడంతో నిజాయితీగల విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురైందని అన్నారు. ఇన్చార్జి విసి మరియు రిజిస్ట్రార్ స్పందించి జవాబు పత్రం నమ్ముకున్న వారి వెనకాల ఎవరైతే ఉన్నారో వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని విద్యార్థులు న్యాయం చేయాలని అన్నారు. లేనియెడల యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుద్దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ కేయూ ఇన్చార్జి మచ్చ పవన్ కళ్యాణ్ యూనివర్సిటీ అధ్యక్షులు దూడపాక నరేందర్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీరాజ్ ప్రదీప్ రత్నాకర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో అవసరమైన విత్తనాలు ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు



ములుగు, మే 31 (తీన్మార్ న్యూస్): రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిహాతెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు జిల్లా కేంద్రం లోని లక్ష్మీ ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణం లోని విత్తనాలను స్వయంగా కలెక్టర్ పర్శిలించి, విత్తనాలకు సంబంధించిన కంపని వివరాలను , ఎమ్మార్పీ ధరలను, కంపెనీ నుంచి విత్తనాలను దిగుమతి చేసుకున్న రసీదులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నేరుగా రైతులకు ఫోన్ ద్వారా సంభాషించి విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించారా లేదా అధిక ధరలకు విక్రయించారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024హాపంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో స్టాక్ పెట్టుకున్నమని, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, ములుగు ఏ డి శ్రీపాల్, ఏ ఓ సంతోష్, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ స్కూల్ వద్దు.. ప్రభుత్వ స్కూల్లు కావాలి..

## పోరిక రాహుల్ నాయక్



ములుగు, మే 31 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలో జిల్లా కలెక్టర్ నుండి మొదలు పెడితే ఆఫీస్ సబార్డినేట్ వరకు ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి పిల్లలను ప్రభుత్వ స్కూల్లోనే చేర్చాలని పోరిక రాహుల్ నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. అలా అయితేనే ప్రభుత్వ స్కూళ్లు బాగుపడతాయన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో వేలకు వేలు ఫీజులు పెట్టి చదివిస్తున్నారు కానీ ప్రభుత్వ స్కూల్లో వేలకు వేలు టీచర్లకు జీతాలు ఇచ్చి పిల్లల్ని పిలుస్తోంది ప్రభుత్వ పాఠశాలలు. తల్లితండ్రుల్లారా దయచేసి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నాణ్యతమైన విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులుగా మీ మీద ఒక బాధ్యత ఉందిని వారు తెలియజేశారు. అన్ని వసతులతో అత్యాధునిక టెక్నాలజీతో విద్యారంగాన్ని ప్రభుత్వం ముందుకు సాగిస్తుందన్నారు పోరిక రాహుల్ నాయక్.

# ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## పదవి విరమణ అనంతరం జీవితం సజావుగా సాగాలి

## వరదల వంటి క్లిష్ట సమయాల్లో అద్భుతమైన సేవలు

## జిల్లాపరిషత్ డిప్యూటి సిఈఓ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ములుగు, మే 31 (తీన్మార్ న్యూస్): సంవత్సరాలుగా ప్రజలకు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని పదవి విరమణ పొందుతున్న జిల్లా పరిషత్ డిప్యూటి సిఈఓ రమాదేవిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం నిర్వహించిన మాచర్ల రమాదేవి, ఉప ముఖ్య నిర్వహణాధికారి, జిల్లా పరిషత్ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతొ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు మనమంతా ఉద్యోగాలలో చేరామని, ప్రభుత్వ ఉద్యోగంలో చిన్న, పెద్ద అంటూ తేడా ఏమీ ఉండదని, ప్రతి ఒక్కరం ప్రభుత్వం కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు. వరదల సమయంలో అద్భుతమైన సేవలు అందించారని, ముంపు ప్రాంతాలలో అనేక మంది ప్రజలకు రోగాలు రాకుండా నియంత్రించారని, వారు చేసిన కృషికి ప్రత్యేకం అన్నారు. ఉద్యోగ జీవితంలో అనేక ఒత్తిడులను తట్టుకొని అనేక ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని అన్నారు. తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎదురయ్యే సమస్యలను చిరునవ్వుతో ఎదుర్కొన్నారని తద్వారా మంచి ఫలితాలను రాబట్టగలిగారని అన్నారు. పదవి విరమణ పొందిన తరువాత మంచి ఆరోగ్యంతో జీవితంలో ఏర్పర్చుకున్న లక్ష్యాలను సాధించాలని, నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న రమదేవి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు. అదేవిధంగా తమ అనుభవాన్ని వినియోగిస్తూ అవసరమైనప్పుడు సలహాలు, సూచన లు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పదవి విరమణ పోందుతున్న రమాదేవిని జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పి.ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ములుగు ఎంపిడిఓ రామకృష్ణ, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ లో యూనిఫామ్, షూస అమ్మడం నిషేధం

## ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్, మే 31 (తీన్మార్ న్యూస్): ప్రైవేట్ స్కూల్స్ (రాష్ట్ర, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ) లో యూనిఫామ్, షూస్ మరియు బెల్ట్లను అమ్మడం నిషేధించబడింది రాష్ట్ర ప్రభుత్వం. స్టేషనరీ, పుస్తకాలు వంటివి మాత్రం నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీద అమ్ముకోవచ్చు అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయబడినది. హైదరాబాద్లో నడుస్తున్న ఏ ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ (రాష్ట్ర/ సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ) పాఠశాలలో యూనిఫారాలు, షూలు, బెల్ట్లు మొదలైనవి కొనమని తల్లిదండ్రులను అడగకూడదు. ప్రాథమికంగా పాఠశాల ఆవరణలో విక్రయాలు ఉండరాదని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పుస్తకాల విక్రయం, స్టేషనరీ– లాభాపేక్ష లేని, నష్టం లేని స్థావరాలుగా ఉండాలని తెలిపింది.

# వనపర్తి రోడ్ల విస్తరణ పనులను పర్యవేక్షణ

## – కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్



వనపర్తి ప్రతినిధి, మే 31(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఎనిమిది నెలల నిరీక్షణ తరువాత ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించడం అభినందనీయం. ఇదే ఉత్సహం తో ప్రజల సమస్య పై పట్టణ అభివృద్ధి లో ముందు ఉండాలని కోరారు. నాయకులు ఎవరైనా ఎలక్షన్ తరువాత ప్రాంతాభివృద్ధి లో భాగస్వామ్యం అవుతే బాగుటుందని ప్రతి పక్షంలో ఉన్న మంచి పని లో మంచి ని చూడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రోడ్ల విస్తరణ పనులతో వనపర్తి ప్రజలకు ఇబ్బందులు తొలుగనున్నాయాని తెలిపారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## – అల్వాల గ్రామ బిఆర్ఎస్ నాయకుడు మాలపల్లి వెంకటరెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 31(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ మహోన్నత చరిత్రకు, మహోజ్వల వైభవానికి ఆనవాళ్లను తెలంగాణ చిహ్నంలో పెట్టింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం వ్యక్తిగత లక్ష్యాల సాధనే పరమావధిగా పాలన సాగిస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్ళు తీసేస్తామంటూ తెలంగాణ అస్థిత్వాన్నే తొలగించేస్తున్నారనీ అంటున్నారు ఇందుకుగాను పెద్దమందలి మండలం అల్వాల్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు గ్రామ నాయకుడు మాలపల్లి వెంకటరెడ్డి తెలుయచేశారు.

# నిషేదిత బిటీ-3 నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి- టాస్క్ ఫోర్స్ పోలీసులు..

## ఇద్దరు నిందితుల అరెస్ట్

## 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాదీనం

## వాటి విలువ 16,50,000

రామగుండం: కల్తి నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా కర్ణాటక నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుండి, రామగుండం పోలీస్ కమీషనరెట్ మీదుగా కొంతమంది నిషేధిత బిటి-3 నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి మంచిర్యాల జోన్ లోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను ఆపి వారిని తనిఖీ చేయగా వ్యాన్ వాహనం లో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 16,50,000 విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బిటి-3 నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది. అనంతరం వారిని విచారించగ వారి పేర్లు సొల్లు పెద్దయ్య, సొల్లు హరికుమార్ అని, అట్టి పత్తివిత్తనాలు సుబ్బారావు, గుంటూరు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళ్తున్నానని తెలిపారు . ఇట్టి వ్యక్తులపై, చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

నిందితుల వివరాలు..సొల్లు పెద్దయ్య–సురేష్ డీసీఎం ఓనర్ మరియు డ్రైవర్, కొత్తూరు గ్రామం, లక్షెట్టిపేట్ మండలం మంచిర్యాల జిల్లా. సొల్లు హరికుమార్, డీసీఎం వ్యాన్ క్లీనర్, స్వాధీన చేసుకొన్న వాటి వివరాలు,5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, 180,000 నగదు, మూడు సెల్ ఫోన్లుఐచర్ వ్యాన్ ః.ఔసీ.ూ 19ు 3447, తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించిన ఐచ్చర్ వ్యాన్ ను మరియు నకిలీ బిటి పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, స్వాదిన పర్చుకున్న వాటిని నిందితులను చెన్నూర్ పోలీస్ వారికి అప్పగిం చడం జరిగింది. నకిలీ విత్తనాలను మరియు అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ అధికారులకు సిబ్బందికి సీపీ గారు రివార్డ్ లు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

# చిన్న హీరోల బాక్సాఫీసు ఫైట్

హైదరాబాద్ మే 31: ఒక పక్క ఎలక్షన్స్ మరో పక్క ఐపీఎల్. దాంతో బడా చిత్రాలు 2024 సమ్మర్ సీజన్ వదిలేశాయి. నిజానికి మే 9న కల్కి 2829 ంఆవిడుదల కావాల్సింది. అది వాయిదా పడింది. స్టార్ హీరోల చిత్రాలు లేకపోవడంతో చిన్న హీరోలు పండగ చేసుకుంటున్నారు. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ సినిమాతో విజయ్ దేవరకొండ ప్రేక్షకులను పలకరించారు. ఫ్యామిలీ స్టార్ తర్వాత స్టార్ హీరోల చిత్రాలు విడుదలయ్యిందే లేదు.మే 31న ముగ్గురు చిన్న హీరోలు బాక్సాఫీస్ వద్ద ఫైట్ కి సిద్ధం అవుతున్నారు. పెద్దగా పోటీ లేని క్రమంలో హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాకు వసూళ్ల వర్షం కురిసే అవకాశం ఉంది.

ఇంకా స్కూల్స్, కాలేజెస్ ఓపెన్ కాలేదు. కాబట్టి పాజిటివ్ టాక్ వస్తే పండగే అని చెప్పాలి. మరి ఈ శుక్రవారం విడుదలవుతున్న చిత్రాల వివరాలు చూస్తే? విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంతో సమ్మర్ బరిలో దిగారు.గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకుడు. నేహా శెట్టి, అంజలి హీరోయిన్స్ గా నటించిన ఈ చిత్రంలో విశ్వక్ సేన్ మాస్ రోల్ చేశారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కి బాలకృష్ణ గెస్ట్ గా వచ్చాడు. కాబట్టి మంచి ప్రచారం దక్కింది. ఆర్ ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ నటించిన మూవీ భజే వాయువేగం ఈ చిత్రం టైటిల్ విపరీతంగా ఆకట్టుకుంది. పవన్ కళ్యాణ్ తో ఓజీ చిత్రం చేస్తున్న దర్శకుడు సుజీత్ ఈ చిత్రానికి ప్రచారం కల్పించారు.కార్తికేయ పాటు దర్శకుడిని సుజీత్ ఇంటర్వ్యూ చేయడంతో భజే వాయువేగం చిత్రానికి ప్లస్ అయ్యింది. మే 31న విడుదల అవుతున్న మూడో చిత్రం గం గం గణేశా . విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించాడు. బేబీ వంటి బ్లాక్ బస్టర్ అనంతరం ఆనంద్ దేవరకొండ నుండి వస్తున్న చిత్రం ఇది. ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రష్మిక మందాన గెస్ట్ గా రావడం కలిసొచ్చింది. మూడు చిత్రాల మీద బజ్ ఉంది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న మూవీ లాభాలు పంచడం ఖాయం. మరి విన్నర్ ఎవరు అవుతారో చూడాలి..

# మళ్లీ భూముల సర్వే..

హైదరాబాద్: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భూములపరంగా క్షేత్ర స్థాయిలో ఉన్న హద్దు రాళ్ల పరంగా తీవ్ర వివాదాలు నెలకొని ఉన్నాయి. రికార్డులలో చూపే భూమి కొలతల వద్దకు వచ్చేసరికి తేడాలొస్తున్నాయి. దీనితో కొనుగోలు, అమ్మకం దారుల మధ్య వివాదాలు నెలకొంటున్నాయి. వాస్తవానికి పట్టా, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, వక్ఫ్ బోర్డు, భూదాన్ భూములు ఎన్నెన్ని ఉన్నాయి అనే వివరాలు రికార్డుల్లో నమోదై ఉంటాయి. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం వీటికి సంబంధించిన హద్దులుగానీ, మ్యాపులు గానీ లేవు. దాని ఫలితంగా లక్షల సంఖ్యలో భూవివాదాలు సంవత్సరాల తరబడి పెండింగ్ లోనే ఉండిపోయాయి. ముందు ఈ సమస్యలన్నీ సమగ్రంగా పరిశీలించి కొత్తగా రికార్డులు రూపొందిస్తేనే భూవివాదాలు పరిష్కారం అవుతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం భూ సర్వేకు సంబంధించి ఆయా రాష్ట్రాల సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్లతో ఇటీవలే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఒక్కో రాష్ట్రంలో చేపట్టిన పురోగతిని కేంద్రం అడిగి తెలుసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోనైతే ఈ కార్యక్రమం ఇంకా పట్టాలెక్కలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ సర్వేపై హడావుడి చేసి మధ్యలోనే వదిలేసింది. 2017 ఆగస్టు 18న అప్పటి సీఎం కేసీఆర్ 'తెలంగాణలో ప్రతి అంగుళం భూమిని కొలుస్తాం. కొలిచిన భూమికి డిజిటల్ మ్యాప్ ఆఫ్ తెలంగాణను తయారు చేస్తాం' అని చెప్పారు. 2020 సెప్టెంబరు 9న మరోమారు భూముల సర్వే కోసం టెండర్లు పిలవాల్సి ఉందని, సభలో బిల్లులకు ఆమోదం తెలిపిన వెంటనే సర్వే కోసం ముందుకు వెళ్తామని కేసీఆర్ చెప్పారు.2021 జూన్ 7న మంత్రివర్గ సమావేశంలో సమగ్ర భూ సర్వేపై చర్చించారు. జూన్ 9న డిజిటల్ సర్వే కోసం కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు ప్రకటించారు. డిజిటల్ భూ సర్వే చేపట్టేందుకు 29 ఏజన్సీలు ముందుకొచ్చినా అడుగు కూడా ముందుకు పడలేదు. డిజిటల్ భూ సర్వే ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 83.85 కోట్లు కూడా మంజూరు చేసింది. ఈ నిధుల్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2.65 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. తర్వాత ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లలో కూడా ఈ కార్యక్రమానికి నిధులు కేటాయించినా నామమాత్రంగానే ఖర్చు చేశారు. తాజాగా ఇదే విషయాన్ని సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్ కేంద్రానికి వివరించారు. దీంతో 2025–26 మార్చి 31 నాటికి సమగ్ర భూ సర్వే కార్యక్రమం పూర్తి చేయాలని కేంద్రం గడువు విధించింది. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది. ఈ సర్టిఫికెట్ ఇస్తే ప్రతిపాదించిన నిధులు మొత్తం కేంద్రం మంజూరు చేసే అవకాశం కూడా ఉంది.సర్వే చేపడితే ప్రధానంగా ఇద్దరి వ్యక్తుల మధ్యన, దాయాదుల మధ్యన నెలకొన్న భూవివాదాలు పరిష్కారం అవుతాయి. క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణం, రికార్డుల్లో నమోదు చేసిన వివరాలకు సమానంగా ఉంటే భూమికి సంబంధించిన సమస్యలే తలెత్తవు. సర్వే నిర్వహిస్తే రికార్డుల అప్‌డేట్ కూడా జరిగిపోతుంది. ఏళ్ల తరబడి కోర్టులో కొనసాగుతున్న పలు భూ వివాద కేసులు కూడా తగ్గిపోతాయి. అంతే కాకుండా అటవీ, రెవెన్యూ శాఖల సరిహద్దుల్లోని భూముల వివాదాలకు పరిష్కారం దొరుకుంది. రాష్ట్రాల సరిహద్దుల వివాదాలు, గ్రామాలు, జిల్లాల మధ్యన నెలకొన్న సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర భూ సర్వేపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందుకు సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డు కమిషనర్ కార్యాలయం అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భూ సర్వే పూర్తి చేసేందుకు ఎన్ని నిధులు కావాలి? ఎంత మంది సిబ్బంది అవసరం? ఎన్ని రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయొచ్చు? సర్వే ద్వారా రైతులకు, ఇతర యజమానులకు కలిగే ప్రయోజనం ఎంత? సర్వే చేపట్టేటప్పుడు క్షేత్రస్థాయిలో నెలకొనే ఇబ్బందులేమిటి? తదితర అంశాలను అంచనా వేస్తూ, సమగ్ర నివేదికను తయారు చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్‌తో సమావేశమయ్యారు.భూ సర్వే చేపట్టేందుకు నివేదికలు రూపొందించాలంటూ ఆ విభాగాన్ని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో భూ సర్వే చేపట్టి భూ రికార్డులను అప్‌డేట్ చేసేందుకు డీఐఎల్ఆర్ఎంపీ (డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డు మోడ్రనైజేషన్) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అందులో భాగంగా ఆయా రాష్ట్రాలు కోరిన నిధులు కూడా మంజూరు చేస్తోంది.భూ సమగ్ర సర్వే ద్వారానే నిధులు సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు భూ సర్వే కోసం సిబ్బంది, అత్యాధునిక పరికరాలు, రికార్డుల అప్‌డేట్, తదితర అవసరాల కోసం రూ. 300 కోట్లు కేటాయిస్తే, సర్వే పూర్తి చేసి రికార్డులు అప్‌డేట్ చేస్తామని చెప్పేందుకు సర్కారు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచా రం. భూములు సర్వే చేసిన అనంతరం సంబంధిత యజమానికి 14 అంకెలతో కూడిన భూ ఆధార్ నంబరును జారీ చేస్తారు. ఈ నంబరు ద్వారా ఆ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ నంబరును ఆన్‌లైన్‌లో కొడితే యజమాని పేరు, భూమి విస్తీర్ణం, భూమి స్వభావం, అక్షాంశాలు, రేఖాంశాల సహితంగా హద్దులు తెలుస్తాయి.

# రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచడంపై సర్కార్ బడి బాట కార్యక్రమం

హైదరాబాద్: జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనుంది. కాగా ఈ బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీ షెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సి ఉంటుంది. చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు. ఇదిలా ఉండగా జూన్ 3 నుంచి జూన్ 11 వరకు బడి బాటలో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పాల్గొనాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3న బడి బాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. వచ్చే నెల 4న గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాల్సి ఉంటుంది. వచ్చేనెల 5 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్వాడీ తో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జూన్ 11న గ్రామ సభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా వచ్చే నెల 12న పాఠశాల పున ప్రారంభం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్ టేషన్ పై అవేర్ నెస్ కల్పించనున్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

జయశంకర్ భూపాలపల్లి, సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలసి మహముత్తారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పాఠశాలల్లో జరుగుతున్నమరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముందుగా మహముత్తారం మండలం కోనంపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 3.94 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మతులను, కొత్త ముత్తారం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 3. 84 లక్షలతో చేపట్టిన పనులు, మహముత్తారం గ్రామంలోని కెజిబివి పాఠశాలలో 6.30 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 5 వ తేదీ వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ముందస్తుగా 25 శాతం నిధులు మంజూరు చేశామని, చేపట్టిన పనులకు నిధులు సరిపోకుంటే ప్రతిపాదనలు పంపాలని, అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివో లను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహముత్తారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న డాక్టర్ క్వాటర్స్ ను సందర్శించి ఆగస్టు 15 లోపు భవన నిర్మాణం పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మహముత్తారం లో గల రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి మరియు పనులు పూర్తి చేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టిన వివో లతో సమీక్ష నిర్వహించి పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి వారం రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహముత్తారం మండలంలో మొత్తం 30 పాఠశాలలకు గాను 1.60 లక్షల డెబ్బై వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు రైతు వేదిక ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూలు యూనిఫామ్స్ ధరించిన చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టిన మహిళలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ నరేష్, సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి డి ఓ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి ఈ శేషగిరిరావు, ఏ ఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# మానసది హత్య లేక ఆత్మహత్య

షాద్ నగర్: షాద్ నగర్ లో డిగ్రీ విద్యార్థిని మానస మృతి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముమ్మాటికి హత్య అంటున్న కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. పోలీసుల అదుపులో నిందితుడు రాములు వున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మానస పై దాడికి పాల్పడి హత్య చేశాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్య చేసి మరి ఏమి తెలియనట్టు మా అందరితో కలిసి తిరిగాడు నిందితుడు రాములు అని వాపోయిన కుటుంబ సభ్యులు రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలంలోని కందివనం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి కందివన గ్రామానికి చెందిన లక్ష్మమ్మ నరసింహ కూతురు అయినటువంటి మానస షాద్ నగర్ పట్టణం లో గో ప్రైవేట్ పాఠశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. వివరాల్లోకి వెళితే మానస కుటుంబ సభ్యులందరూ వేరే గ్రామంలో వారి బంధువుల యొక్క చావు కార్యక్రమా నికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో అదును చూసి నిందితుడు రాములు మానసపై బలాత్కారానికి పాల్పడి హత్య చేసి ఉంటాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు పోలీసులు దీనిపై కేసును తీసుకొనిదర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 10 ఏళ్లలో 60 వేల మంది తగ్గారు

అదిలాబాద్: తెలంగాణ సిరుల గని సింగరేణిలో ఒకప్పుడు లక్షకు పైగా కార్మికులు పనిచేసేవారు. అలాంటిది సింగరేణిలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. రాష్ట్రంలో సింగరేణి పరిధి వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కార్మికుల సంఖ్య దాదాపు 40 వేలకు పడిపోయింది. బీఆర్ఎస్ హయాంలో గడచిన 5 సంవత్సరాలలో బాగా తగ్గుముఖం పట్టింది. కొత్తగా నియామకాలు చేపట్టకపోగా.. కార్మికుల సంక్షేమ పథకాలన్నీ అటకెక్కించేశారు. దీనితో ఉన్న కార్మికులే వేరే ఉద్యోగాలు వెదుక్కునే పరిస్థితి కల్పించారు బీఆర్ఎస్ నేతలు. దీనితో ప్రతిష్టాత్మక సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితి వచ్చింది. శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల పరిధిలో ఐదేళ్ల క్రితం సుమారు 21 వేల మంది ఉన్న కార్మికులు ప్రస్తుతం 14 వేలకు చేరారు. అయితే తెలంగాణలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి విస్తరణపై దృష్టి పెట్టింది. కాస్ట్‌లో పంప్డ్‌స్టోరేజీ హైడ్రో పవర్ ప్లాంట్‌తో పాటు సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాల్లో ఓపెన్ కాస్ట్ మట్టి గుట్టలపై విండ్ పవర్ ఉత్పత్తి చేసేందుకు ఫోకస్ చేసింది. ఈ విషయాలపై సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చారు. పార్లమెంట్ రిజల్ట్ అనంతరం ప్రభుత్వ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.దాదాపు ఆరు జిల్లాలలో విస్తరించిన సింగరేణి సంస్థ మొదట్లో బొగ్గు ఉత్పత్తి, రవాణాపైనే ఫోకస్ పెట్టింది. 2016లో జైపూర్ ప్లాంట్ లో రెండు యూనిట్ల ద్వారా 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. తర్వాత మొదటి దశలో తొమ్మిది ప్రాంతాలలో 13 సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి 235 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. రెండో దశలో భాగంగా 232 మెగావాట్ల సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మందమర్రిలో 67.5 మెగావాట్ల ప్లాంట్, రామగుండం పరిధిలోని ఓవర్ బర్డెన్ డంప్ లో 37 మెగావాట్ల ప్లాంట్, శ్రీరాంపూర్ ప్రాంతంలో 27.5 మెగావాట్ల ప్లాంట్, కొత్తగూడెంలో 32.5 మెగావాట్ల ప్లాంట్, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ సెంటర్ ఆవరణలో 32.5 మెగావాట్ల ప్లాంట్, ఇల్లందులో 37.5 మెగావాట్ల ప్లాంట్ ను నిర్మాణం చేయనున్నారు. ఇక జైపర్ వవర్ ప్లాంట్ ను విస్తరించడంలో భాగంగా రెండో దశలో 800 మెగావాట్ల మూడవ యూనిట్ ను నిర్మించేందుకు ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ప్లాంట్ ఆవరణలోనే రూ. 5,900 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు.సంస్థ ఉత్పత్తి పెరిగినప్పటికీ కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్న నెపంతో బీఆర్ఎస్ సూచనల ప్రకారం సంస్థ యాజమాన్యం కార్మికులను తగ్గించే పన్నాగం పన్నింది. గోల్డెన్ షేక్‌హ్యాండ్ పథకాన్ని తెరపైకి తేవడం ద్వారా సర్వీసు మిగిలి ఉండగానే కార్మికులను ముందస్తుగా ఉద్యోగాల్లో నుంచి తొలగించే ప్రక్రియకు నాంది పలికింది. అలా ప్రారంభమైన కార్మికుల ఏరివేత కారణంగా సింగరేణి వ్యాప్తంగా వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. బొగ్గు ఉత్పత్తిపై సింగరేణి యాజమాన్యం చూపుతున్న శ్రద్ధ సంస్థ మనుగడపై చూపడం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. అండర్ గ్రౌండ్ గనులను క్రమంగా మూసి వేస్తున్న యాజమాన్యం, వాటి స్థానంలో ఓపెన్‌కాస్టు గనులను తెరపైకి తెచ్చింది. రామకృష్ణాపూర్ ఓసీ మూతవేతకు సిద్ధంగా ఉండగా, దాని జీవితకాలం పెంచే అవకాశంపై బీఆర్ఎస్ ఏనాడూ దృష్టి సారించలేదు. ఆర్కే ఓసీ వద్ద షాఫ్ట్‌బ్లాక్ మైన్ ప్రారంభిస్తే జీవితకాలం పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడే అవకాశాలున్నాయి అయినప్పటికీ బీఆర్ఎస్ వీటిపై ఏనాడూ ఫోకస్ పెట్టలేదు.స్థిరమైన ఇంధన వనరులను వినియోగించుకొని ముందుకు సాగాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు సింగరేణి సంస్థ కార్యాచరణను రూపొందించుకుంది. ఇందులో భాగంగా ఇల్లందు సమీపంలోని జేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వద్ద అనుకూలంగా ఉండడంతో పంప్డ్‌స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సింగరేణి సంస్థ ప్రణాళికలు రెడీ చేసింది. కింది ప్రాంతంలో డ్యామ్‌ను నిర్మించి అందులో స్టోర్ అయిన నీటిని పంప్‌ల ద్వారా ఎత్తైన ప్రాంతానికి పంపించి తిరిగి కిందకు తీసుకువస్తూ టర్బైన్లను తిప్పడం వల్ల పవర్ జనరేట్ అవుతుంది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఇలా పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్‌ను నెలకొల్పడానికి సింగరేణి సంస్థ అన్ని ఏర్పాట్లు చేసుకుంది. ఇదే విషయంపై సంస్థ ఉన్నతాధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సైతం అందజేశారు. రాష్ట్రంలో విండ్ పవర్ (పవన విద్యుత్) ఉత్పత్తికి అవకాశాలు ఉన్న నేపథ్యంలో అటు వైపు కూడా అడుగులు వేసేందుకు సింగరేణి సంస్థ సిద్ధమైంది. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌ల వద్ద బొగ్గు వెలికితీత కోసం తవ్వి తీసిన మట్టి గుట్టలపై విండ్ పవర్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవచ్చని సింగరేణి సంస్థ భావిస్తోంది. ఇందుకోసం ప్రణాళికలుసైతం రెడీ చేసుకుంది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకుని విస్తరణ దిశగా అడుగులు వేసేందుకు సంస్థ ఎదురుచూస్తోంది.

# సురక్షిత ఆటోలు ప్రారంభం

సంగారెడ్డి: పటాన్ చెరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మై ఆటో ఈజ్ సేఫ్ అనే కార్యక్రమాన్ని సంగారెడ్డి అదనపు ఎస్ పి సంజీవరావు పారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీ ఎస్ పి రవిందర్ రెడ్డి, డివిజన్ ఇన్స్పెక్టర్లు ,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఆటోలకు మై ఆటో ఈజ్ సేఫ్ అనే స్టికర్ ను అతికించారు. ఆటో కు ఉన్న స్టిక్కర్ లో పూర్తి వివరాలు ఉంటాయని సంజీవ రావు వెల్లడించారు. ఆటో డ్రైవర్లు ఎలాంటి నేరాలు చేయకూడదని సూచించారు.

# కలకం రేపుతున్న చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా....

హైదరాబాద్, మే 31: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా యాక్టివిటీస్ ఇతరరాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు పోలీసుసు అనుమానిస్తున్నారు. ఆ దిశగా రాచకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంకా ఏ ఏ రాష్ట్రాల్లో ఈ ముఠా కార్యకలాపాలు చేపట్టిందో ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఓ బృందం ఢిల్లీ వెళ్లినట్టు తెలుస్తోంది. చైల్డ్ ట్రాఫిక్ కేసులో ఇప్పటి వరకు అరెస్టు చేసిన నిందితులు ఇచ్చిన సమాచారంతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ కేసులో కిరణ్, ప్రీతిదే కీలక పాత్రగా అనుమానిస్తున్నారు. వాళ్ల కోసం వేట మొదలు పెట్టారు. 50 మందికిపైగా చిన్నారులను విక్రయించినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వీరిలో 16 మందిని గుర్తించారు. ఇంకా మిగతా వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పిల్లల్ని కొనుగోలు చేసిన తల్లిదండ్రులపై కేసులు పెట్టడం ఇక్క మరో ట్విస్టు. దీంతో ఆ ఫ్యామిలీలు బోరున విలపిస్తున్నాయి. తెలిసో తెలియకో పిల్లలు లేరని బెంగతోనో చిన్నారులను కొనుక్కున్నామని వాపోతున్నారు. ఇన్ని రోజులు పెంచుకున్న మమకారంతో వారిని విడిచి పెట్టలేక పోలీస్టేషన్ వద్దే కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఆ బిడ్డల్ని కనకపోయినా కడుపులో పెట్టుకొని అంతకంటే ఎక్కువగా పెంచుకున్నామని అంటున్నారు.

ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న చిన్నారులను దూరం చేయొద్దని వేడుకుంటున్నారు. సంతానం లేక ఇబ్బంది పడుతున్న ఫ్యామిలీలు పిల్లల కోసం లక్షలు వెచ్చించారు. ఏదో రూపంలో ఇంట్లోకి పిల్లలు వస్తున్నారన్న ఆనందంతో తప్పులు చేస్తున్నారు. పిల్లల్ని ఇలా దత్తత తీసుకోవాలంటే దానికో నియామవళి ఉంది. అప్పుడే అధికారులు దాన్ని గుర్తిస్తారు. ఇలా ఎవరి వద్ద పడిదే వాళ్ల వద్ద కొంటే సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. ఇలా పిల్లల్ని కొనుగోలు చేస్తున్న వారిలో చాలా మంది ఆర్థికంగా కూడా అంతంత మాత్రంగానే ఉన్నవాళ్లు ఉన్నారు. ఇలాంటి వాళ్లు కూడా అప్పులు చేసి డబ్బులు చెల్లించి పిల్లల్ని కొంటున్నారు. ఇలాంటి ముఠాల్లో ఆర్ఎంపీలు, ఆసుపత్రుల్లో పని చేసే సిబ్బంది పాత్ర ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కేసులో కూడా నిందితులుగా ఆరఎంపీలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. శోభారాణి అనే ఆర్ఎంపీ ఈ విక్రయాలు జరుపుతున్నట్టు గుర్తించి చెక్ పెట్టారు.

# నిషాంత్ 'ఒలింపిక్స్' పంచ్.. నాలుగో బాక్సర్‌గా రికార్డు



భారత యువ బాక్సర్ నిషాంత్ దేవ్ ప్రతిష్ఠాత్మక ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించాడు. 71 కిలోల విభాగంలో విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. శుక్రవారం బ్యాంకాక్‌లో జరిగిన వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్స్‌లో నిషాంత్ తన పంచ్ పవర్ చూపించాడు.
టోర్నీ ఆసాంతం ఇరగదీసిన నిషాంత్ క్వార్టర్ ఫైనల్లో మొల్డోవా బాక్సర్ వెసిలే సెబొటరీ కి ముచ్చెమటలు పట్టించాడు. మ్యాచ్ ఆసాంతం పంచ్‌ల వర్షం కురిపించిన నిశాంత్ 5-0తో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు. తద్వారా ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసుకున్నాడు.

ముగ్గురూ అమ్మాయిలే

ప్యారిస్ బెర్తు సాధించిన భారత నాలుగో బాక్సర్‌గా, తొలి పురుష బాక్సర్‌గా నిశాంత్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్(50 కిలోలు), ఈశాన్య రాష్ట్రానికి చెందిన లొవ్లినా బొర్గొహెన్(75 కిలోలు), ప్రీతి పవార్(54 కిలోలు)లు విశ్వ క్రీడల బెర్తు దక్కించుకున్నారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన నిశాంత్.. ఒలింపిక్స్‌లోనూ పతకం గెలవాలనే పట్టుదలతో ఉన్నాడు. జూలై 1వ తేదీ నుంచి ప్యారిస్ వేదికగా ఒలింపిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి.

# సొంతగడ్డపై మరో సిరీస్.. సఫారీలతో తలపడే బృందమిదే..?



భారత మహిళల క్రికెట్ జట్టు త్వరలోనే సొంత గడ్డపై మరో సిరీస్ ఆడనుంది. రెండు నెలల క్రితం ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలపై టెస్టు సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత్ ఈసారి దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. మూడు ఫార్మాట్ల ఈ సిరీస్ కోసం శుక్రవారం బీసీసీఐ 16 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది.
స్టార్ బ్యాటర్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా ఎంపికవ్వగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. టీమిండియా, సఫారీ జట్లు మూడు వన్డేలు, మూడు టీ20లతో పాటు ఏకైక టెస్టు మ్యాచ్‌లో తలపడనున్నాయి. జూన్ 16న బెంగళూరులో జరుగనున్న తొలి వన్డేతో సిరీస్ ఆరంభం కానుంది. ఈమధ్యే ఆస్ట్రేలియాపై సూపర్ విక్టరీ కొట్టిన దక్షిణాఫ్రికా ఆతిథ్య జట్టుకు గట్టి పోటీనివ్వడం ఖాయం.
వన్డే బృందం : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఉమా చెత్రీ(వికెట్ కీపర్), దయలాన్ హేమలత, రాధా యాదవ్, అశా శోభన, శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్, అరుంధతి రెడ్డి, ప్రియా పూనియా.
టీ20 బృందం : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దయాలన్ హేమలత, ఉమా ఛెత్రి(వికెట్ కీపర్), రీచా ఘోష్(వికెట్ కీపర్), జెమీమా రోడ్రిగ్స్, సంజన సజీవన్, దీప్తి శర్మ, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, అమన్‌జోత్ కౌర్, అశా శోభన, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్, అరుంధతి రెడ్డి.
టెస్టు స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, సుభా సతీశ్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఉమా చెత్రీ(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, సైకా ఇషాక్, రాజేశ్వరి గైక్వాడ్, పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, మేఘనా సింగ్, ప్రయా పూనియా.

# అందరి కండ్లు దాయాదుల పోరుపైనే..!



మొదటిసారి ఐసీసీ ప్రపంచకప్ టోర్నీలో ఆడే అవకాశంతో పాటు ఆతిథ్య హక్కులను పొందిన అమెరికా. దానికి ఆనుకుని ఉన్న కెనడా. పై రెండు దేశాల మాదిరిగానే సరిహద్దులు పంచుకుంటున్న దాయాదులు భారత్, పాకిస్థాన్.
తమదైన రోజున సంచలనాలు నమోదుచేసేందుకు సిద్ధమైన ఐర్లాండ్. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గ్రూప్- ఏలో ఐదు జట్లు ఉన్నప్పటికీ అందరి కండ్లు జూన్ 9న జరుగబోయే దాయాదుల పోరు మీదే!
ఉనికి చాటుకుంటే డబుల్ హ్యాపీ.. తొలిసారి ఐసీసీ ట్రోఫీ బరిలో నిలిచిన అమెరికాపై అంచనాలు లేకపోయినప్పటికీ గ్రూప్ దశలో ఒక్క విజయం నమోదు చేసినా, ప్రత్యర్థులకు కనీసం పోటీనిచ్చినా అది ఆ జట్టుతో పాటు అగ్రరాజ్యాన క్రికెట్‌కూ మంచి చేసేదే. ఇటీవలే 2-1తో బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నెగ్గడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. కోరె అండర్సన్, నిసర్గ పటేల్, స్టీవెన్ టేలర్ వంటి స్టార్లు ఉన్న అమెరికా.. సొంత ప్రేక్షకుల నడుమ ప్రత్యర్థులకు పోటీనివ్వాలని తహతహలాడుతోంది.

పోటీనిస్తారా?

2011 వన్డే వరల్డ్ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న కెనడాకు ఇదే మొదటి పొట్టి ప్రపంచకప్. ఈ జట్టులోనూ 'వలస క్రికెటర్లు' లెక్కకుమించే ఉన్నారు. అదీగాక అందరూ 'థర్టీ ప్లస్' బాపతే. ప్రత్యర్థి జట్లు తమపై భారీ స్కోరు కొట్టకుండా కాపాడుకోగలిగితే అదే పదివేలు.

సంచలనాల ఐర్లాండ్

ఏడోసారి ఈ టోర్నీలో ఆడుతున్న ఐర్లాండ్ గత కొన్నాళ్లుగా బాగా మెరుగయ్యింది. ఫ్రాంచైజీ క్రికెట్ పుణ్యమా అని ఆ జట్టు ఆటగాళ్లు లీగ్‌లలో ఇరగదీస్తున్నారు. అనుభవజ్ఞుడైన పాల్ స్టిర్లింగ్ సారథ్యంలో.. హ్యారీ టెక్టర్, లొర్కన్ టక్కర్, రాస్ అడైర్, కర్టిస్ కంఫర్ వంటి బ్యాటర్లతో ఆ జట్టు బలంగానే ఉంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడే జోషువా లిటిల్, మార్క్ అడైర్ ఇప్పటికే తామేమిటో నిరూపించుకున్నారు. ఏదైనా సంచలనం నమోదైతే ఐర్లాండ్.. సూపర్-8కు వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

నిలకడలేని పాక్

అస్థిరతకు మారుపేరైన పాకిస్థాన్ మరోసారి ఐసీసీ టోర్నీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. 2009లో విజేతగా నిలిచిన పాక్.. వన్డే ప్రపంచకప్ తర్వాత వద్దనుకున్న బాబర్ ఆజమ్ సారథ్యంలోనే మళ్లీ బరిలోకి దిగుతోంది. భారత్‌కు వన్డే వరల్డ్ కప్ అందించిన గ్యారీ కిర్‌స్టెన్‌పై ఆ జట్టు భారీ ఆశలే పెట్టుకుంది. రిజ్వాన్, బాబర్, ఫకర్, ఇఫ్తికార్, ఇమాద్ వసీం వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు ఉన్నా కీలక మ్యాచ్‌లలో వీళ్లు ఏ మేరకు రాణిస్తారనేదే ప్రశ్నార్థకం. పాక్ బ్యాటింగ్ కంటే బౌలింగ్ దళం దుర్భేధ్యంగా ఉంది. షహీన్ అఫ్రిది, నసీమ్ షా, హరీస్ రౌఫ్‌తో పాటు ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగొచ్చిన మహ్మద్ అమీర్ ఆ జట్టుకు కీలకం. 2021లో సెమీస్, 2022లో ఫైనల్ చేరిన ఆ జట్టు ఈసారైనా 2009ని పునరావృతం చేయాలని భావిస్తోంది. సెమీస్ చేరడం కష్టమేమీ కాకున్నా భారత్‌తో మ్యాచ్‌లో ఎలా ఆడతారన్నది కీలకం.

11 ఏండ్ల కరువును పారదోలేనా?

ఈ గ్రూప్‌తో పాటు టోర్నీలోనూ 'టైటిల్ ఫేవరేట్'గా ఉన్న భారత క్రికెట్ జట్టు.. 11 ఏండ్ల ఐసీసీ ట్రోఫీ కరువును పారదోలేందుకు మరో అవకాశం. 2022 టీ20 ప్రపంచకప్‌లో సెమీస్ ఓటమి, 2023 వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్ పరాభవాన్ని మరిచిపోయి ఈ ఏడాది కప్పుకొట్టాలనే లక్ష్యంతో భారత్ బరిలోకి దిగుతోంది. ఏదైనా 'మహాద్భుతం' జరిగితే తప్ప టీమ్‌ఇండియా సెమీస్ బెర్తు దాదాపు ఖాయమైనట్టే. అనుభవజులు, యువకులతో కలగలిసిన 'మెన్ ఇన్ బ్లూ'కు గ్రూప్-ఏలో అంతో ఇంతో పోటీనిచ్చే జట్టు ఏదైనా ఉందంటే అది బాబర్ సేన మాత్రమే. ఐసీసీ టోర్నీలలో పాక్‌పై భారత్‌కు మంచి రికార్డు ఉండటం మనకు కలిసొచ్చేదే అయినప్పటికీ బంతిని రెండువైపులా స్వింగ్ చేసే అమిర్, అఫ్రిది, నసీమ్ వంటి పేసర్లు ఉండటం మన బ్యాటర్లకు సవాలే. రోహిత్, కోహ్లీ, జైస్వాల్, సూర్యకుమార్, పంత్, శివమ్ దూబే వంటి బ్యాటర్లు.. చాహల్, కుల్దీప్ రూపంలో బంతిని గింగిరాలు తిప్పే స్పిన్నర్లు.. జడేజా, హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్లు భారత్ సొంతం. పేసర్లలో బుమ్రాకు తోడుగా అర్ష్‌దీప్, సిరాజ్ రాణిస్తే రోహిత్ సేనకు ఫైనల్ చేరడం పెద్ద కష్టమేమీ కాదు.

# రోహిత్, కోహ్లీ కాదు.. టీమిండియా మాన్‌స్టర్ ఇతడే.. టీ20 ప్రపంచకప్‌లో ఏకైక సెంచరీ చేసిన ఒకే ఒక్కడు

టీ20 ప్రపంచకప్ 9వ ఎడిషన్ జూన్ 1 నుంచి ఆతిథ్య అమెరికా, కెనడా మధ్య మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఇదే అతిపెద్ద టోర్నీ అవుతుంది.
ఈసారి నాలుగు గ్రూపులుగా విభజించి మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటివరకు 8 టీ20 ప్రపంచకప్‌లు ముగిశాయి. ఈ ఎనిమిది ఎడిషన్లలో ఎన్నో రికార్డులు నమోదయ్యాయి. అయితే ఈ పొట్టి ఫార్మాట్ ప్రపంచకప్‌లో కేవలం 11 సెంచరీలు మాత్రమే లిస్టులోకి వచ్చాయి. ఇక ఈ జాబితాలో ఒకే ఒక్క టీమిండియా బ్యాటర్ ఉన్నాడు. ఆ భారత ఆటగాడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కాదు.. అతడే మిస్టర్ ఐపీఎల్ సురేష్ రైనా. 2010, మే 2న దక్షిణాఫ్రికాపై సురేష్ రైనా సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో 60 బంతులు ఎదుర్కొన్న రైనా 168.33 స్ట్రైక్ రేట్‌తో 101 పరుగులు చేశాడు. ఇందులో 9 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు 5 టీ20 ప్రపంచకప్‌లు జరిగాయి, కానీ ఏ భారత బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేకపోయారు. టీ20 ప్రపంచకప్‌లో నమోదైన 11 సెంచరీల గురించి ప్రస్తావిస్తే.. 2 సెంచరీలతో క్రిస్ గేల్ అగ్రస్థానంలో నిలిచాడు. 2007లో దక్షిణాఫ్రికాపై,




2016లో ఇంగ్లాండ్‌పై గేల్ సెంచరీల మోత మోగించాడు. అతడితో పాటు సురేష్ రైనా, మహేల జయవర్ధనే, బ్రెండన్ మెకల్లమ్, అలెక్స్ హేల్స్, అహ్మద్ షెహజాద్, తమీమ్ ఇక్బాల్, జోస్ బట్లర్, రిలే రూసో, గ్లెన్ ఫిలిప్స్ తలో సెంచరీ చేశారు.

# బంగ్లాతో వార్మప్ మ్యాచ్.. తప్పనిసరిగా ఆడాల్సిన ముగ్గురు భారత ఆటగాళ్లు..




టీ20 ప్రపంచ కప్‌లో తన ప్రచారాన్ని ప్రారంభించే ముందు టీమ్ ఇండియా ఓ వార్మప్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్‌తో భారత జట్టు ఈ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాలి. రేపు న్యూయార్క్‌లో ఈ మ్యాచ జరగనుంది. ఈ మ్యాచ్ ద్వారా టీమ్ ఇండియా తన సన్నాహాలను ప్రారంభించనుంది. అలాగే, ప్రస్తుతం ఆటగాళ్లందరూ ఎంతవరకు సన్నద్ధంగా ఉన్నారో తెలుసుకుంటుంది. ఈ కారణంగా ఈ వార్మప్ మ్యాచ్ చాలా కీలకంగా మారింది. బంగ్లాదేశ్‌తో జరిగే వార్మప్ మ్యాచ్‌లో, నిరంతరం ప్లేయింగ్ ఎలెవెన్‌లో భాగం కాబోతున్న ప్రధాన ఆటగాళ్లందరికీ అవకాశం లభిస్తుంది. అయితే, టీమ్ ఇండియా తన సన్నాహాలను మరింత పటిష్టం చేసుకోవాలంటే.. మరికొందరు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.
ఈ క్రమంలో బంగ్లాదేశ్‌తో జరిగే వార్మప్ మ్యాచ్‌లో తప్పనిసరిగా ఆడాల్సిన ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

1. శివం దూబే..

యువ ఆల్ రౌండర్ శివమ్ దూబే ఐపీఎల్ ప్రదర్శనకు ప్రతిఫలంగా టీ20 ప్రపంచకప్ జట్టులోకి వచ్చాడు. శివమ్ దూబే %ఞూ% మొదటి అర్ధభాగంలో చాలా బాగా ఆడాడు. కానీ, అతను భారత జట్టులో ఎంపికైన వెంటనే, అతను అపజయాన్ని కొనసాగించాడు. దీంతో ఆయనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ కారణంగా, శివమ్ దూబే ప్రాక్టీస్ మ్యాచ్‌లో తప్పక ఆడాలి. తద్వారా అతనిలో ఇప్పటికీ ఆ %ఞూ% ఎడ్జ్ ఉందా లేదా అనేది తెలుస్తుంది.

2. సంజు శాంసన్..

ఈసారి టీ20 ప్రపంచకప్‌నకు సంజూ శాంసన్‌ను టీమ్‌ఇండియా ఎంపిక చేసింది. ఐపీఎల్ 2024 అతనికి కూడా బాగానే సాగింది. ఈ కారణంగానే సెలక్టర్లు కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేయకుండా సంజూ శాంసన్‌ను భారత జట్టులోకి తీసుకున్నారు. సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోవాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. అయితే సంజూ శాంసన్, రిషబ్ పంత్‌లలో ఒకరికి మాత్రమే ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కింది. ఇలాంటి పరిస్థితుల్లో సంజూ శాంసన్‌ను ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆడించి ఎలా రాణిస్తాడో చూడాల్సి ఉంటుంది.

3. యుజ్వేంద్ర చాహల్..

యుజ్వేంద్ర చాహల్ కూడా %ు%20 ప్రపంచ కప్ జట్టులో చేరాడు. అతనిపై భారీ అంచనాలు ఉన్నాయి. వార్మప్ మ్యాచ్‌లో చాహల్‌కు కూడా అవకాశం రావాలి. తద్వారా అతను ఈ పిచ్‌లపై ఎలాంటి ప్రదర్శన చేయగలడో తెలుసుకోవచ్చు. చాహల్ ఫామ్‌లో కొనసాగితే టీమ్ ఇండియాకు ఇది చాలా శుభవార్త.

# వెస్టిండీస్‌లో మరోసారి టీమిండియాకు భంగపాటేనా.. భయపెడుతోన్న గత రికార్డులు



భారత క్రికెట్ జట్టు రాబోయే టీ20 ప్రపంచ కప్ 2024 కోసం సిద్ధమవుతోంది. వెస్టిండీస్, అమెరికాలో రెండోసారి జరగనున్న ఈ ఐసీసీ మెగా ఈవెంట్‌లో విజయం సాధించేందుకు భారత జట్టు మైదానంలో చెమటోడ్చుతోంది.
ప్రపంచకప్ కోసం భారత జట్టు న్యూయార్క్ చేరుకుంది. జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో జట్టు తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. అయితే, కరేబియన్ గడ్డపై భారత జట్టు టీ20 ప్రపంచకప్ ఆడటం ఇదే తొలిసారి కాదు. భారత్ ఇంతకు ముందు 2010లో కరేబియన్ గడ్డపై టీ20 ప్రపంచకప్ ఆడింది. నిజానికి, 2010 టీ20 ప్రపంచ కప్‌నకు వెస్టిండీస్ ఆతిథ్యం ఇచ్చింది. 2024 ప్రపంచ కప్‌లో అమెరికాతో టీ20 ప్రపంచ కప్‌కు వెస్టిండీస్ సహ-హోస్ట్ కూడా. ఇటువంటి పరిస్థితిలో 2010 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ప్రదర్శనను ఓ చూద్దాం..

2010లో భారత జట్టు ప్రదర్శన ఎలా ఉందంటే?

2010 టీ20 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై భారత్ తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 20 ఓవర్లలో 115/8 పరుగులు చేసింది. దీంతో భారత జట్టు 14.5 ఓవర్లలో 116/3 పరుగులు చేసి సులువుగా సాధించింది. ఈ విధంగా భారత్ అద్భుత విజయంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది.
భారత జట్టు రెండో మ్యాచ్ దక్షిణాఫ్రికాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో సురేష్ రైనా బ్యాట్‌తో తుఫాను సృష్టించి 60 బంతుల్లో 101 పరుగులతో సెంచరీ సాధించాడు. రైనా సెంచరీతో భారత్ 20 ఓవర్లలో 186/5 పరుగులు చేసింది. భారత జట్టు ఈ లక్ష్యం ఆఫ్రికాకు ఖరీదైనదిగా నిరూపితమైంది. మొత్తం జట్టు 20 ఓవర్లలో 172/5 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో ఓడిపోయింది. ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికన్ జట్టును ఓడించడం ద్వారా భారత్ సూపర్-8లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. భారత జట్టు ఫామ్ రెండో ప్రపంచకప్ టైటిల్‌పై అభిమానుల్లో ఆశలు రేకెత్తించింది. అయితే సూపర్-8 మ్యాచ్‌లు అభిమానుల హృదయాలను బద్దలు కొట్టాయి. సూపర్-8లో భారత్ తొలి మ్యాచ్ ఆస్ట్రేలియాతో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 20 ఓవర్లలో 184/5 పరుగులు చేసింది. దీంతో భారత బ్యాట్స్‌మెన్ కేవలం 135 పరుగులకే కుప్పకూలారు. ఈ మ్యాచ్‌లో భారత్ 49 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.
సూపర్-8 రెండో మ్యాచ్‌లో భారత జట్టు ఆతిథ్య వెస్టిండీస్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు 20 ఓవర్లలో 169 పరుగులు చేసింది. దీంతో భారత జట్టు 20 ఓవర్లలో 155/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. సూపర్-8లో భారత్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. భారత బ్యాట్స్‌మెన్ పేలవ ప్రదర్శన అభిమానుల హృదయాలను బద్దలు కొట్టింది.
సూపర్-8లో భారత్ చివరి మ్యాచ్ శ్రీలంకతో ఆడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 20 ఓవర్లలో 163/5 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ ఉత్కంఠగా సాగినా చివరి బంతికి శ్రీలంక జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక 5 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. ఈ ఓటమితో సూపర్-8 తర్వాత భారత్ 2010 టీ20 ప్రపంచకప్ ప్రయాణం ముగిసింది.

వెస్టిండీస్, అమెరికాలో టీ20 లో భారత జట్టు ప్రదర్శన..

వెస్టిండీస్ గడ్డపై భారత జట్టు ఇప్పటివరకు మొత్తం 14 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో భారత జట్టు 7 గెలిచి 7 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అమెరికా గురించి చెప్పాలంటే, భారత జట్టు ఇప్పటివరకు ఇక్కడ 8 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో భారత జట్టు 5 విజయాలు సాధించగా, 2 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది.

# క్రీజులో సచిన్ కనిపిస్తే, వేలు చూపిస్తాడు.. కెరీర్ అంతటా వివాదాలే.. బీసీసీఐ దెబ్బకు 2 ఏళ్లముందే రిటైర్మెంట్..



స్టీవ్ బక్నర్, క్రికెట్ ప్రపంచంలో అత్యంత అనుభవజ్ఞుడైన అంపైర్లలో ఒకరు. 128 టెస్టులు, 181 వన్డేల్లో అంపైరింగ్ చేసిన అనుభవం ఉంది. సచిన్ టెండూల్కర్‌ను ఔట్ చేసేందుకే బక్నర్ పుట్టాడని అంటుంటారు. మే 31, 1946న జమైకాలో జన్మించిన బక్నర్ అంతర్జాతీయ ఫుట్‌బాల్ రిఫరీ, క్రికెట్ అంపైర్ కావడానికి ముందు హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడిగా పనిచేశారు. అతను ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో %ఖీ×ఖీూ% మ్యాచ్ రిఫరీగా ఉన్నాడు. బక్నర్ 1992, 1996, 1999, 2003, 2007 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్స్‌లో అధికారిగా పనిచేశాడు. అలాగే, 2005లో అతను 100 టెస్ట్ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించిన మొదటి అంపైర్‌గా రికార్డ్ నెలకొల్పాడు.
బక్నర్‌కు అంపైరింగ్ ప్రపంచంలో రాంగ్ డెషిషన్స్ కూడా ఉన్నాయి. అందులోనూ రికార్డ్ నెలకొల్పారు. దీని కారణంగా అతను చరిత్రలో చెత్త అంపైర్‌గా కూడా పేరుగాంచాడు. అతను అంపైరింగ్‌లో చాలా తప్పులు చేయడం వల్ల ఆకస్మిక రిటైర్మెంట్ తీసుకోవలసి వచ్చింది. అతని అసలు పదవీ విరమణ 2011లో చేయాల్సి ఉంది. కానీ, ఎక్కువ ప్రొఫైల్ తప్పుల కారణంగా అతను నిర్ణీత తేదీకి రెండు సంవత్సరాల ముందు అంపైరింగ్ నుంచి నిష్క్రమించవలసి వచ్చింది. అతను బ్యాడ్ లైట్ కారణంగా నియమాలను తప్పుగా అర్థం చేసుకున్నాడు. దీని వలన బార్బడోస్‌లో జరిగిన 2007 ప్రపంచ కప్ ఒక జోక్‌గా మారింది. ఆ తర్వాత, జనవరి 2008లో సిడ్నీ టెస్ట్‌లో భారత్ ఓటమికి సంబంధించి అనేక వివాదాస్పద నిర్ణయాల కారణంగా, పెర్త్‌లో ఆస్ట్రేలియా, భారతదేశం మధ్య జరిగిన తదుపరి టెస్టులో %×జజ% అతనిని రిఫరీ పాత్ర నుంచి తొలగించింది.

సచిన్‌పై బక్నర్ తప్పుడు నిర్ణయాలు..

బక్నర్ కూడా సచిన్ టెండూల్కర్‌కి శత్రువుగా పేరుగాంచాడు. ఈ సంఘటన 2003 సంవత్సరం. బ్రిస్బేన్ టెస్టులో సచిన్ క్రీజులో ఉన్నాడు. సచిన్ ఖాతా కూడా ఇంకా తెరవలేదు. జాసన్ గిల్లెస్పీ బౌలింగ్ చేస్తున్నాడు. భారత దిగ్గజం 140.7 కిమీ/గం వేగంతో ఆఫ్ స్టంప్ వెలుపల బంతిని వదిలేయాలని నిర్ణయించుకున్నాడు. రెండు చేతులూ పైకెత్తాడు. బంతి అతని ప్యాడ్‌కు తగిలింది. గిల్లెస్పీ విజ్ఞప్తి చేశారు. వ్యాఖ్యాత టోనీ గ్రేగ్ తన అంచనాలో బౌన్స్ చాలా ఎక్కువగా ఉందని చెప్పాడు. అయినప్పటికీ, బక్నర్ అతనిని ఔట్‌గా ప్రకటించాడు. గ్రెగ్ ఇది నిరాశాజనక నిర్ణయమని పేర్కొన్నాడు. ఈ నిర్ణయంతో సచిన్ కూడా ఆశ్చర్యపోయాడు. 2005లో సచిన్ టెండూల్కర్, బక్నోర్ మరోసారి పాకిస్థాన్‌తో తలపడ్డారు. సచిన్ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. రజాక్ బాల్‌తో సిద్ధంగా ఉన్నాడు. భారత దిగ్గజ ఆటగాడి బ్యాట్‌కు బంతి చాలా దూరంలో ఉంది. రజాక్ ఔట్ కోసం కొంచెం అప్పీల్ చేశాడు. అప్పుడు అతను కూడా శాంతించాడు. కానీ అతను శాంతించగానే, బక్నర్ తన వేలు పైకెత్తి సచిన్‌కి ఇచ్చాడు.
2008లో భారత్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా టీమ్ ఇండియాపై బక్నర్ ఎనిమిది తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడు. %దీజజ×% కఠినమైన వైఖరిని తీసుకుంది. %×జజ%కి ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత పెర్త్‌లో జరిగిన తదుపరి టెస్టు నుంచి బక్నార్‌ను తొలగించారు. పదవీ విరమణ చేసిన దాదాపు 11 సంవత్సరాల తర్వాత, సచిన్‌ను రెండుసార్లు తప్పుగా అవుట్ చేశానని బక్నోర్ అంగీకరించాడు. జాసన్ గిల్లెస్పీ వేసిన బంతి వికెట్ కంటే చాలా ఎక్కువగా ఉందని అతను అంగీకరించాడు. 2005లో పాకిస్తాన్‌తో జరిగిన కోల్‌కతా టెస్టులో అతను వికెట్ వెనుక ఔట్ అయినప్పుడు, బంతి బ్యాట్‌ను తాకలేదని రీప్లేలు స్పష్టంగా చూపించాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**